## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 సంచిక : 58 గురువారం, సెప్టెంబరు 26, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


## పదిచోట్లా ఉప ఎన్నికలే

ఫిరాయింపుదారులకు ప్రజలే బుద్ధి చెప్తారు

సర్కార్ నడుపుడంటే డైలాగ్‌లు చెప్పుడు కాదు

సీఎం రేవంత్‌రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ

చిట్టినాయుడు, బ్రదర్స్ రాష్ట్రాన్ని దోచేస్తున్నారు

రేవంత్ .. మీ అన్నకు వేయి కోట్లు ఎక్కడివి?

కాంగ్రెస్ హామీల అమలుపై కమిటీలతో ఒత్తిడి

దాస్యం వినయ్ భాస్కర్ మంత్రి అయితడు

హనుమకొండ కార్యకర్తల భేటీలో కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 25 : పార్టీ ఫిరాయింపులు జరిగిన పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో బరాబర్ ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు పునరుద్ఘాటించారు. ఆయా నియోజకవర్గాల్లో ఫిరాయింపుదారులకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీని మోసం చేసినవారికి బుద్ధిచెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, మళ్లీ నాలుగేండ్లలో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణభవన్‌లో బుధవారం హనుమకొండ నియోజకవర్గ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో పెద్దపదవులు అనుభవించిన కొందరు సిగ్గులేకుండా పార్టీని వీడిపోయారని, హైకోర్టు ఆర్డర్‌తో వారిలో భయం మొదలైందని

(మిగతా 2వ పేజీలో)



## రెండు నెలల్లో..

# మరో 35 వేల ఉద్యోగాలు

విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత

వచ్చే ఏడాది నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్‌లో ఇంటర్న్‌షిప్..

కనీస ప్రమాణాల్లేని ఇంజనీరింగ్ కాలేజీల గుర్తింపు రద్దు

ఉపాధి లేక వ్యసనాల బారిన పడుతున్న యువత..

బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రాం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 25 : వచ్చే రెండు నెలల్లో మరో 35 వేల ఉద్యోగ నియామకాల దిశగా.. ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన వెల్లడించారు. గత పదేళ్లలో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో రాష్ట్రంలో కొంత మంది యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలయ్యారని.. ఇటీవల పట్టుబడిన డ్రగ్ పెడ్లర్లలో ఇంజనీరింగ్ విద్యార్థులు ఉండటం ఆందోళన కలిగించిందని ఆవేదన వెలిబుచ్చారు. వ్యసనాల నుంచి యువతను బయటపడేయాలంటే ఉపాధి కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. హైదరాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చడంతో పాటు నైపుణ్యాల అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. బుధవారం ఇక్కడి జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో బీఎఫ్ఎసఐ (బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. బీఎఫ్ఎసఐ వెబ్‌సైట్‌ను, కోర్సులతో కూడిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో గత పదేళ్లలో నిరుద్యోగం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. టీఎసపీఎస్సీ వెబ్‌సైట్లోనే 30 లక్షల మంది నిరుద్యోగులు తమ వివరాలను నమోదు చేసుకున్నారని, రాష్ట్రంలో దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగులు వీధిన పడే పరిస్థితి వచ్చిందని ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య తీవ్రతను తమ ప్రభుత్వం గుర్తించి.. ఉద్యోగ, ఉపాధి

(మిగతా 2వ పేజీలో)



## అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం

బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.27,500 కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరాకూ సాగు నీరందించలేదు : మంత్రి ఉత్తమ్

మరోమంత్రి జూపల్లితో కలిసి పాలమూరు ప్రాజెక్టుల సందర్శన



## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విధ్వంసమే

అభివృద్ధి ఆగిపోతుంది, అస్థిరత రాజ్యమేలుతుంది

హరియాణా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

# వరదల నష్టం రూ.7600 కోట్లు



4 లక్షల మందికి రూ.602 కోట్ల పరిహారం విడుదల

దాతల నుంచి ప్రభుత్వానికి రూ.400 కోట్ల విరాళాలు

30 నాటికి బాధితులకు పరిహారం పంపిణీ పూర్తి

సాయంపై కేంద్రంలో ఇంకా కసరత్తు జరుగుతోంది: సీఎం

శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఊరుకోం

ఒళ్లు దగ్గర పెట్టుకోమని హెచ్చరిస్తున్నాం

క్రిమినల్ బ్రెయిన్‌తో వస్తే వదిలిపెట్టేది లేదు

చొక్కా పట్టుకొని తీసుకెళ్తాం

అమరావతి/విజయవాడ, సెప్టెంబరు 25 : అనంతపురం జిల్లాలో రామాలయానికి చెందిన రథానికి నిప్పంటించిన ఘటనతో పాటు ప్రకాశం బ్యారేజీని బోట్లు ఢీకొన్న ఘటనపైనా సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదల్లో నష్టపోయిన 4లక్షల మంది బాధితులకు బుధవారం రూ.602 కోట్ల పరిహారాన్ని విడుదల చేసిన సందర్భంగా విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'బోట్లను నదిలోకి వదిలి ప్రకాశం బ్యారేజీని ధ్వంసం చేసే ప్రయత్నం వెనుక వైసీపీ ఉంది. అందులో అనుమానమే అక్కర్లేదు. వీళ్లకు కొన్ని అలవాట్లు ఉన్నాయి. వీళ్లు చేసివేరే వాళ్లపై రుద్దుతారు. కృష్ణానదిలో విపరీతమైన వేగంతో వరద ప్రవహిస్తున్నప్పుడు 40 టన్నుల బరువున్న బోట్లను వదిలారు... అవి విపరీతమైన వేగంతో వచ్చి బ్యారేజీ స్తంభాలను ఢీకొట్టి ప్రాజెక్టు కూలిపోవాలని వారి ఆలోచన. కానీ అవి గేట్లపై ఉండే కౌంటర్ వెయిట్‌కు తగలడంతో అవి విరిగిపోయాయి. ఆ బోట్లను తీయడానికి నాలుగైదు రోజులు ఎంతో శ్రమపడాల్సి వచ్చింది. ఈ పని చేసినందుకు

(మిగతా 2వ పేజీలో)



## 28న తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న వైఎస్ జగన్

తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 28న తిరుమలకు వెళ్లనున్నారు. 27వ తేదీ శుక్రవారం రాత్రికి ఆయన తిరుమల చేరుకుని.. మరుసటి రోజు (శనివారం) ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు. మరోవైపు, తిరుమల పవిత్రతకు చంద్రబాబు భంగం కలిగించారని.. ఆయన చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించాలని

(మిగతా 2వ పేజీలో)

## పెట్టుబడులతో మరింత మెరుగ్గా మౌలిక సదుపాయాలు

అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యం.. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌కు ప్రణాళికలు

ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు.. దేశంలో ఐదో ఆర్థిక నగరంగా విశాఖ

15 రోజుల్లో అంతర్జాతీయ కార్గో రవాణా.. సీఐఐ సదస్సులో మంత్రి నారా లోకేశ్



విశాఖపట్నం, సెప్టెంబరు 25 : విశాఖను దేశంలో ఐదో ఆర్థిక నగరంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) విశాఖపట్నంలో బుధవారం నిర్వహించిన మౌలిక వసతుల సదస్సుకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో కలిసి లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు చెప్పారు. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులతో వచ్చేలా పోటీ వాతావరణం కల్పిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల కంటే దీటైన మౌలిక వసతులు, పాలసీలు రూపొందిస్తామని చెప్పారు. అభివృద్ధి వికేంద్రీకరణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అనంతపురంలో కియా మోటార్స్, కర్నూలులో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనం, చిత్తూరు, నెల్లూరులో ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్, ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్స్, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కేపిటల్ రీజియన్,

(మిగతా 2వ పేజీలో)

# రెండు నెలల్లో.. మరో 35 వేల ఉద్యోగాలు



అవకాశాలపై దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని గుర్తుచేశారు. డీఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, తదితర ఉద్యోగాలన్నీ కలిపి మరో 35 వేల ఖాళీల భర్తీ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందని.. ఇందుకు సంబంధించిన అన్ని చర్యలనూ ప్రభుత్వం తీసుకుంటోందని వివరించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలున్న యువతను తీర్చిదిద్ది, వారి ఉపాధికి భద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందు లో భాగంగానే బీఎఫఎసఐ ప్రతినిధులతో చర్చలు జరిపామని, వారు ఇచ్చిన ప్రతిపాదనలతో ఈ వినూత్న కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడు డిగ్రీలో చేరిన పదివేల మంది డిగ్రీ విద్యార్థులూ పట్టా పొందే నాటికి.. తగిన నైపుణ్యాలను నేర్చుకునేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని.. 38 కాలేజీల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీస్, ఇన్సూరెన్స్ రంగంలో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. ఇందుకు అవసరమైన నిధులను ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఎక్విప్ సంస్థ, ఈ కోర్సు సిలబ్‌సను రూపొందించిన బీఆర్ఎసఎఫ్ ప్రతినిధులను సీఎం అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

**3 లక్షల మంది వస్తున్నా..**

తెలంగాణలో ఏటా మూడు లక్షల మంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొంది కాలేజీల నుంచి బయటకు వస్తున్నా.. పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో ఉద్యోగాలు పొందలేకపోతున్నారని సీఎం ఆందోళన వెలిబుచ్చారు. అదే సమయంలో అటు పరిశ్రమలు కూడా తగిన సాంకేతిక నైపుణ్యమున్న ఉద్యోగులు దొరక్క ఇబ్బంది పడుతున్నాయని.. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని చెప్పారు. అందులో భాగంగానే.. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు వచ్చే ఏడాది నుంచి ఇంటర్న్‌షిప్ ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలను నేర్పడం లేదని, వసతులు ఉండటం లేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలు ఇలాగే కొనసాగితే వాటి గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో ఐటీఐలను నవీకరించి 'అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు'గా మారుస్తున్నామని చెప్పిన సీఎం.. ఇప్పటికే మల్లేపల్లి ఐటీఐలో దీనికి సంబంధించి పైలెట్ ప్రాజెక్టు అమలు చేసినట్లు వివరించారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని అన్ని ఐటీఐలనూ ఏటీసీలుగా మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివి, ప్రపంచంలోనే అతి పెద్ద సంస్థల చీఫ్‌లుగా ఎదిగిన సత్య నాదేళ్ల, అజీమ్ ప్రేమ్‌జీ, శంతను నారాయణ, అజయ్‌బంగా (ప్రపంచ బ్యాంకు చైర్మన్) తదితర ప్రముఖులతో డిసెంబర్‌లో ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రానున్న కొద్ది సంవత్సరాల్లో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్స్యూరెన్స్ రంగాల్లో ఐదు లక్షల మంది దాకా.. శిక్షణ పొందిన అభ్యర్థుల అవసరం ఉంటుందని చెప్పారు. ఆయా ఖాళీల భర్తీకి నైపుణ్యం కలిగిన వారిని తయారు చేయగలిగితే రాష్ట్రంలో భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. కాగా..ఎక్విప్ సంస్థ ప్రతినిధులు రూ.2.5కోట్ల చెక్కును రేవంత్‌రెడ్డికి అందజేశారు. విద్యార్థుల డేటాతో రూపొందించిన ఎక్విప్ స్కిల్ పోర్టల్‌ను సీఎం ఆవిష్కరించారు. కాగా, ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ రేవంత్‌రెడ్డిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



## పెట్టుబడులతో మరింత మెరుగ్గా

# మౌలిక సదుపాయాలు

ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వా కల్చర్, ఐటీ డెస్టినేషన్‌గా ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. విశాఖను ప్రపంచానికి డేటా హబ్‌గా మారుస్తామన్నారు. భోగాపురంలో నిర్మించే అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంత రూపురేఖలనే మార్చేస్తుందని తెలిపారు. దానిని కేవలం విమానాశ్రయంగానే కాకుండా నిర్వహణ, మరమ్మతులు, ఓవర్ హాలింగ్(ఎంఆర్ఓ) కేంద్రంగా కూడా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందన్నారు. విశాఖ నుంచి 15 రోజుల్లో అంతర్జాతీయ కార్గో రవాణాకు చర్యలు చేపడతామన్నారు. సరుకు రవాణాకు డెడికేటెడ్ కారిడార్ ప్రతిపాదన ఉందని తెలిపారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌ను త్వరగా పూర్తి చేయనున్నట్టు చెప్పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెసను 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస'గా మార్చి మరింత వేగవంతం చేశామన్నారు. పారిశ్రామికవేత్తలకు సౌలభ్యంగా ఉండేలా ఎకనామిక్ డెవల్‌పమెంట్ బోర్డు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఐటీ, టూరిజం తదితర రంగాలకు విధానాలను రూపొందిస్తున్నామన్నారు.

**మౌలిక సదుపాయాలు కీలకం**

రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కీలకమని చెప్పారు. పోర్టుల అభివృద్ధి ద్వారా లాజిస్టిక్స్ వ్యయం తగ్గించుకుని వ్యాపారంలో మరింత రాణించగలుగుతామన్నారు. విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్ మాట్లాడుతూ, భోగాపురం విమానాశ్రయానికి సులువైన రవాణా సదుపాయం కల్పించాల్సి ఉందన్నారు. జీఎంఆర్ ప్రతినిధి జీబీఎస్ రాజు మాట్లాడుతూ.. విమానాశ్రయాల నిర్మాణం, నిర్వహణలో జీఎంఆర్ గ్రూప్ ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. ఈ సమావేశంలో సీఐఐ ప్రతినిధులు డాక్టర్ మురళీకృష్ణ, గ్రంధి రమేశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

**జీఏడీ కిందకు ఏపీ ఈడీబీ**

**సీఎస్ నీరబ్ కుమార్ ఉత్తర్వులు**

అమరావతి, సెప్టెంబరు 25 : ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవల్‌పమెంట్ బోర్డు(ఈడీబీ)ను ప్రభుత్వం పరిశ్రమల శాఖ నుంచి తప్పించింది. ప్రస్తుతం ఈడీబీ వ్యవహారాలు మొత్తం పరిశ్రమల శాఖ పరిధిలోనే నడుస్తున్నాయి. రాష్ట్రానికి కొన్ని కీలకమైన పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ఈడీబీ పని చేస్తోంది. పెట్టుబడులు తీసుకువచ్చే ఈడీబీని ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖ కిందకు తీసుకువచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన బిజినెస్ రూల్స్‌ను ప్రత్యేకంగా విడుదల చేస్తారు. ఇకపై ఈడీబీ సాధారణ పరిపాలన శాఖ కింద పని చేస్తుంది.

**స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు: మంత్రి లోకేశ్**

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరగదని, దీనిపై గతంలోనే తాము స్పష్టమైన ప్రకటన చేశామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అయితే, వైసీపీ నేతలు మాత్రం అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బుధవారం విశాఖపట్నంలో మంత్రి లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరిస్తున్నట్టు ఎవరు ప్రకటించారో చెప్పాలన్నారు. ప్లాంటు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రైవేటీకరణ జరగకుండా చూస్తామని గతంలోనే తమ పార్టీ అధినేత చంద్రబాబు చెప్పారని, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కూడా కార్మికులకు అదే మాట చెప్పారని గుర్తుచేశారు. కానీ, వైసీపీ మాత్రం ప్రైవేటీకరణ జరిగిపోతోందంటూ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో స్టీల్‌ప్లాంట్‌కు వైసీపీ ఎలాంటి మేలు చేసిందో చెప్పాలని లోకేశ్ డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి గత ఐదేళ్లలో స్టీల్‌ప్లాంటు కోసం రూపాయి కూడా వైసీపీ తీసుకురాలేదని, తాము వచ్చిన మూడు నెలల్లోనే రూ.500 కోట్లు ఇప్పించామని చెప్పారు. గతంలో తాము విశాఖకు లూలూ మాల్ తీసుకువస్తే వైసీపీ నేతలు వారిని వెళ్లగొట్టారని ఆరోపించారు. అదే గనుక వచ్చి ఉంటే నగరంలో 20 వేల మందికి ఉపాధి లభించడంతోపాటు పాటు అతి పెద్ద కన్వెన్షన్ సెంటర్ అందుబాటులో ఉండేదన్నారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు తెలిపారు.

**పారిశ్రామిక కారిడార్ల మాస్టర్‌ప్లాన్‌కు సీఎం ఆమోదం**

అమరావతి, సెప్టెంబరు 25 : రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి దోహదపడే పారిశ్రామిక కారిడార్లకు సంబంధించిన మాస్లర్‌ప్లాన్‌ను ముఖ్య మంత్రి చంద్రబాబు ఆమోదించారు. వెలగ పూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీఐసీడీఏ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైజాగ్- చెన్నయ్ కారిడార్ పనులకు బోర్డు ఆమోదం లభించింది. చెన్నయ్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్, కృష్ణపట్నం నోడ్, కొప్పర్తి నోడ్‌ల మాస్టర్ ప్లాన్‌లను సీఎం ఆమోదించారు. కృష్ణపట్నంలో 10,834 ఎకరాలు, ఓర్వకల్లులో 9,718 ఎకరాలు, కొప్పర్తిలో 6,740 ఎకరాల్లో పారిశ్రామిక అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలు కల్పిస్తారు.

# వరదల నష్టం రూ.7600 కోట్లు

క్షమాపణ చెప్పరా? వాటిపై మీ బొమ్మలు, మీ పార్టీ రంగులు వేసుకున్నారు. ఆంబోతుల్లా దేశంపైకి వదిలి చూస్తూ కూర్చుంటారా? ఆ ప్రాజెక్టు కూలిపోతే ఎన్ని గ్రామాలు కొట్టుకుపోతాయి? ఎంత ప్రాణనష్టం వాటిల్లుతుంది. మీరు చేసిన పనులతో బుడమేరు కింద 6లక్షల మంది నరకయాతన అనుభవించారు. ఇప్పుడు మళ్లీ అనంతపురంలో రథం తగలబెట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకోమని హెచ్చరిస్తున్నాం. బీ కేర్‌ఫుల్. ప్రతిచోటా సీసీ కెమెరాలు పెట్టిస్తున్నాం. ఇలాంటి నేరాలు చేస్తే మక్కెలు విరగ్గొడతాం. ఇంటినుంచి బయటకు వచ్చిన మరుక్షణం చొక్కా పట్టుకొని తీసుకెళ్తాం. ఎంత గొప్పవాడైనా వదిలిపెట్టేది లే దు. ఎవరైనా దారి తప్పి నేరాలు చేయాలనుకుంటే అదే వారికి చివరి రోజు అవుతుం ది. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదు' అని చంద్రబాబు హెచ్చరించారు.

**వరదల నష్టం రూ.7,600 కోట్లు: సీఎం**

ఇటీవల రాష్ట్రాన్ని ముంచెత్తిన వరదల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు కలిపి రూ.7,600 కోట్ల నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. వరదల్లో నష్టపోయిన 4లక్షల మంది బాధితులకు బుధవారం రూ.602 కోట్ల పరిహారాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'భారీవర్షాలు, వరదల ప్రభావం రాష్ట్రమంతా ఉంది. మొత్తం 16 జిల్లాల్లోని 902గ్రామాలు, కొన్ని నగరాలు, పట్టణాలు ప్రభావితమయ్యాయి. ఈ ప్రభావం 12 లక్షల మందిపై పడింది. 74 మంది మరణించారు. విజయవాడ చుట్టుపక్కల 45మంది మరణించారు. బాధితులను ఆదుకోవడానికి ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.400కోట్ల విరాళాలు వచ్చాయి. వీల్‌చైర్లలో వచ్చి మరీ విరాళాలు ఇచ్చి వెళ్లారు. పాఠశాలల్లో విద్యార్థులు కూడా ఇచ్చారు. ఇది ఊహించనంత స్పందన. దాతలు అందరికీ నా పాదాభివందనం. విజయవాడలో వరద తీవ్రత చాలా అధికంగా ఉంది. బాధితులను ఆదుకోవడానికి పది రోజుల్లో 1.15కోట్ల ఆహార పొట్లాలు, 1.30కోట్ల నీళ్ల సీసాలు పంపిణీ చేశాం. 5వేల టన్నుల కూరగాయలు సబ్సిడీ ధరలకు విక్రయించాం. 150 డ్రోన్లను వాడాం. 75 వేల ఇళ్లలో బురదతో పాటు 330 కి.మీ. రోడ్లను ఫైర్‌ఇంజన్లతో శుభ్రం చేయించాం. 2లక్షల మందికి వైద్య సహాయం అందించాం. వరదల్లో వచ్చి పడిన మట్టి, చెత్తను ఎత్తి తరలిస్తే 20వేల టన్నులు అయింది. బాగా శుభ్రం చేయడం వల్ల వ్యాధులు ప్రబలడం తగ్గింది' అని చంద్రబాబు వివరించారు. వరదల్లో నష్టపోయిన వారికి చరిత్రలో ఏనాడూ లేనంత నష్టపరిహారం ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. 'నీటమునిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఇళ్లకు రూ.11వేలు ఇవ్వాలని కేంద్రం సూచించింది. మేం రూ.25వేలు ఇచ్చాం. చిన్న కిరాణా షాపులు, పరిశ్రమలకు రూ.25వేల నుంచి రూ. 50వేల వరకూ ఇచ్చాం. బ్యాంకులు ఇప్పటికి రూ.500కోట్ల మేర రుణాలు రీషెడ్యూల్ చేయడంతో పాటు కొన్ని కొత్త రుణాలు ఇచ్చాయి. బీమా కంపెనీలు ఈ నెల 30నాటికి వంద శాతం క్లెయిమ్‌లను పరిష్కరించాలని ఆదేశించాం. ఆ తేదీతో వరద బాధితుల సహాయానికి సంబంధించి అన్ని పనులు పూర్తికావాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం. ఆ రోజు సాయంత్రం బాగా పనిచేసినవారికి అభినందన కార్యక్రమం నిర్వహిస్తాం' అని ఆయన చెప్పారు.

## 28న తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న వైఎస్ జగన్

వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. "రాజకీయ దుర్బిద్ధితోనే చంద్రబాబు అబద్ధాలు ఆడుతున్నారని.. కల్తీ జరగకుండానే జరిగిందని చెబుతున్నారంటూ ఎక్స్(ట్విటర్) వేదికగా వైఎస్ జగన్ నిలదీశారు. వైఎస్సార్‌సీపీ నేతలంతా పూజల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. స్వార్థ రాజకీయాల కోసం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి మహా ప్రసాదం లడ్డూపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యల వల్ల కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. టీటీడీ ప్రతిష్టను దెబ్బతీశారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు నిగ్గుతేల్చి.. టీటీడీ ఔన్నత్యాన్ని, భక్తుల విశ్వాసాలను పునరుద్ధరించాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరుతూ వైఎస్ జగన్ లేఖ కూడా రాశారు.

## పదిచోట్లా ఉప ఎన్నికలే

పేర్కొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక వస్తదని, అక్కడ బీఆర్ఎస్ గెలుస్తదని, అక్కడి నుంచి రాజయ్యను ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారని గుర్తుచేశారు.

**రేవంత్‌కు రక్షణ కవచంగా బీజేపీ**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీజేపీ నేతలు రక్షణకవచంగా, అండగా నిలుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ టెండర్లలో అవినీతి జరిగితే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నోరు మెదపడంలేదని, మరో మంత్రి బండి సంజయ్ గబ్బుగబ్బు మాట్లాడుతున్నారని, ఆ పార్టీ ఎంపీలు, నేతలు రేవంత్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని నడుపుడంటే పంచ్ డైలాగులు కొట్టినంత ఈజీ కాదనే విషయం రేవంత్‌కు ఇప్పుడు అర్థమవుతున్నట్టు ఉన్నదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రేవంత్ పరిపాలన చూసిన తరువాత కేసీఆర్ మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ వివరించారు. ముఖ్యమంత్రి అమెరికా పర్యటనలో ఆయన సోదరుడే రూ.వెయ్యి కోట్ల ఒప్పందం కుదుర్చుకున్నాడని, ఆ వెయ్యికోట్లు ఎలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. చిట్టినాయుడు, ఆయన అన్నదమ్ములు రాష్ట్రాని దోచుకుంటున్నారని, మంత్రులు ఎకడికకడ దోపిడీలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వరంగల్‌కు చేసింది చెప్పుకోలేకపోయాం. బీఆర్ఎస్ హయాంలో వరంగల్ నగరానికి రూ.వేల కోట్ల కేటాయించగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా అభివృద్ధి పనులను రద్దు చేస్తున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. వరంగల్‌కు తెలంగాణలోనే అతి పెద్ద దవాఖాన, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చినా గత ఎన్నికల్లో సరిగ్గా చెప్పుకోలేకపోయామని పేర్కొన్నారు. ఎంజీఎం దవాఖాన పనులు ఎకడికకడ నిలిచిపోయాయని, దీనిపై ఆందోళన చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. వరంగల్‌ను ఐటీ హబ్ చేస్తామంటున్న కాంగ్రెస్ నేతలు దానిని గబ్బు చేయకుంటే చాలని ఎద్దేవా చేశారు. హైడ్రా డ్రామా వరంగల్‌లో కూడా మొదలవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీల అమలు కోసం కమిటీలు వేసుకుందామని, ఆ బృందం షాడో గవర్నమెంట్ మాదిరిగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పనిచేస్తుందని కేటీఆర్ వివరించారు. సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ కే వాసుదేవరెడ్డి, డిప్యూటీ మేయర్ మసూద్, సుంచు కృష్ణ, వీరేందర్, నయీం, రాంబాబు, సారంగపాణి తదితరులుపాల్గొన్నారు.

## అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

మహబూబ్‌నగర్: 'దశాబ్దాల తరబడి కరువు, వలసల జిల్లాగా ఖ్యాతికెక్కిన ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీడు భూములకు సాగు నీరందించి సస్యశ్యామలం చేస్తాం. ఇదే శాసనసభ కాలంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతోపాటు జిల్లాలోని కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను సంపూర్ణంగా పూర్తిచేసి సాగు నీరందిస్తాం'అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు-రంగారెడ్డితోపాటు పలు ప్రాజెక్టులను మరో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి బుధవారం ఆయన సందర్శించారు. పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం నాగర్‌కర్నూల్‌లోని కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని భావించినట్టు తెలిపారు. బీఆర్ఎస్ పెద్ద మనిషి ఇటీవల పాలమూరు ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశామని గొప్పలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. రూ.27,500 కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరాకూ సాగు నీరివ్వలేక పోయారన్నారు. ఈ ప్రాజెక్టును నూటికి నూరు శాతం పూర్తి చేసి 12 లక్షల ఎకరాలకు సాగు నీరందించే విధంగా చిత్తశుద్ధితో ముందుకెళుతున్నామని చెప్పారు. రెండు నెలలకోసారి ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తామని, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు.

**కృష్ణా నీటిని ఇప్పటికీ వినియోగించుకోలేకపోతున్నాం..: జూపల్లి**

కృష్ణా నీటి కేటాయింపులున్నా, వాటిని ఇప్పటికీ వినియోగించుకోలేక పోతున్నట్టు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. 18 టీఎంసీల కృష్ణా నీటిని వాడుకోవాల్సి ఉండగా, ఇప్పటిదాకా కేవలం ఆరు టీఎంసీల నీటిని మాత్రమే వాడుకుంటున్నట్టు వివరించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కాగా తమ సమస్యలను విన్నవించుకునేందుకు వస్తే.. తమకు అవకాశం ఇవ్వలేదంటూ ఉదండాపూర్ నిర్వాసితులతోపాటు కానాయపల్లి నిర్వాసితులు మంత్రులు వెళ్లిన తర్వాత అసంతృప్తి వ్యక్తం చేస్తూ విమర్శలు గుప్పించారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విధ్వంసమే

### అభివృద్ధి ఆగిపోతుంది, .. అస్థిరత రాజ్యమేలుతుంది

### హరియాణా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు



సోనిపట్: కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతున్న కాంగ్రెస్ హరియాణాలో పొరపాటున అధికారంలోకి వస్తే విధ్వంసం తప్పదని అన్నారు. అభివృద్ధి పూర్తిగా ఆగిపోతుందని, అస్థిరత రాజ్యమేలుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌కు అధికారం అప్పగించవద్దని ప్రజలకు సూచించారు. బుధవారం హరియాణాలోని సోని పట్ జిల్లా గొహానాలో ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ అస్థిరత, అవినీతి, బంధుప్రీతి తదితర అవలక్షణాలన్నీ ఉంటాయని ఆరోపించారు. కర్ణాటకలో ఇప్పుడు అలాంటి పరిస్థితే ఉందని గుర్తుచేశారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మధ్య అంతర్గత యుద్ధం సాగుతోందన్నారు. తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్‌లోనూ అదే కథ అని పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పట్ల హరియాణా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రిజర్వేషన్లను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ప్రధానమంత్రి మండిపడ్డారు రిజర్వేషన్ల పట్ల ద్వేషం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. అందుకే కాంగ్రెస్ రాజ కుటుంబంలోని నాలుగో తరం రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తోందని ఆరోపించారు. ఆ పార్టీ అధికారంలో లేనప్పుడే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు హక్కులు లభించాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఆయా వర్గాల హక్కులను లాక్కుందని, తీరని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన అమెరికా పర్యటన గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. అమెరికాలో పలువురు ముఖ్య నాయకులను, ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులను కలిశానని చెప్పారు. భారతీయ యువత నైపుణ్యాల గురించి వారికి వివరించానని అన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద కంపెనీలు నేడు భారత్‌లో ఫ్యాక్టరీలు ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నాయని వెల్లడించారు. దేశంలో పారిశ్రామికీకరణ పెరిగితే పేదలు, రైతులు, దళితులు అధికంగా లబ్ధి పొందుతారని స్పష్టంచేశారు. పరిశ్రమలు, వ్యవసాయ రంగాల్లో బీజేపీ ప్రభుత్వం హరియాణాను అగ్రశ్రేణి రాష్ట్రంగా తీర్చిదిద్దిందని ఉద్ఘాటించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ బీజేపీకి ఆదరణ నానాటికీ పెరుగుతోందని, కాంగ్రెస్ దిగజారిపోతోందని వివరించారు. రాష్ట్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని మోదీ ధీమా వ్యక్తంచేశారు.



## భర్త అంత్యక్రియల కోసం భార్య వేడుకోలు

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ ధర్మరాజుపల్లి గ్రామంలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. భర్త అంత్యక్రియల కోసం సాయం చేయాలని భార్య చేయిచాచి వేడుకుంటుంది.కూలినాలి చేసుకొని బతుకుతూ గ్రామంలో అద్దె ఇంట్లో ఉంటున్న ఆ కుటుంబంలో పెద్ద దిక్కు అయిన భర్త మెదడులో రక్తం గడ్డ కట్టి అకస్మాత్తుగా మృతి చెందాడు. మృతదేహాన్ని అద్దె ఇల్లు యజమాని ఇంటి ముందు వేయనీయకపోవడంతో ఊరు బయట వేసి అక్కడికి వచ్చిన వారిని అంత్యక్రియలకు సహాయం చేయాల్సిందిగా చేయి చాచి వేడుకుంటుంది. ఆమె పరిస్థితి గురించి తెలుసుకున్న వారు అయ్యో ఎంత కష్టం వచ్చిందమ్మా నీకు అని ప్రతి ఒక్కరు అంటున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ధర్మరాజు పల్లి గ్రామంలో కోట లక్ష్మణ్, ప్రేమలత అనే భార్యాభర్తలు అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. కూలీనాలీ చేసుకుని జీవితాన్ని వెల్లదీస్తున్నారు. కూలీ చేస్తూనే ఇద్దరు భార్యాభర్తలు తమ ఇద్దరు కూతుళ్లకు ఉన్నంతలో వివాహం జరిపించారు. మంగళవారం అకస్మాత్తుగా లక్ష్మణ్ కింద పడిపోవడంతో అందుబాటులో ఎవరూ లేకపోవడంతో ఆస్పత్రికి తీసుకువెళ్లడానికి సమయం పట్టింది. చివరకు గ్రామస్తుల సహాయంతో ఎంజీఎంకు తీసుకెళ్లింది. అక్కడే లక్ష్మణ్ మృతి చెందాడు. మృతదేహాన్ని తీసుకువస్తుండగా తమ ఇంటిముందు వేయకూడదని యజమాని తెలిపారు. ఏం చేయాలో తెలియని అయోమయ స్థితిలో ఊరి బయటనే మృతదేహాన్ని చిన్న డేరా వేసి ఉంచారు. లక్ష్మణ్ మృతదేహాన్ని చూసేందుకు వస్తున్న వారిని చేయిచాచి అంత్యక్రియలకు సాయం చేయాలని భార్య ప్రేమలత వేడుకోవడం హృదయాన్ని దహించి వేస్తుంది. బంధువులు కొంత సహాయం అందించారు. ఎవరైనా స్పందించి ఆ కుటుంబానికి సహాయం చేయాలని పలువురు కోరుతున్నారు.



## నిరుపేద కుటుంబానికి చేయూతనందించిన ప్రణవ్

### - అంత్యక్రియలకు ఆర్థిక సాయం

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి గ్రామానికి చెందిన నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన లక్ష్మణ్ అనారోగ్యంతో మృతిచెందగా అంత్యక్రియలు చేయడానికి ఆ కుటుంబంలో డబ్బులు లేకపోవడంతో ఆర్థిక సాయం సహాయం చేయాలని అతని భార్య వేడుకోవడంతో కాంగ్రెస్ నాయకుల ద్వార సమాచార%శ్% తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి నేనున్నానంటూ భరోసానిచ్చారు.మండలంలోని ధర్మరాజు పల్లి గ్రామంలో కోట లక్ష్మణ్, ప్రేమలత అనే భార్యాభర్తలు అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. భర్త కోట లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియలకు సరిపడా డబ్బులు లేకపోవడంతో దాతలు అంత్యక్రియల ఏర్పాటు చేశారు ఇట్టి విషయం తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ధర్మరాజు పల్లి కాంగ్రెస్ నాయకులకు ఫోన్ చేసి తన వంతుగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయమని వారికి చెప్పడంతో వారి కుటుంబనికి కాంగ్రెస్ నాయకులు, ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో ధర్మరాజు పల్లి కాంగ్రెస్ నాయకులు కందాల తిరుపతి గౌడ్, అనిల్, రమణారెడ్డి,చుక్క రెడ్డి, రవి, శ్రీను, రమేష్, మొగిలి తిరుపతి, వీరగోని తిరుపతి, శ్రీనివాస్, తిరుపతి, శ్యామ్, రవి, మొగిలి మధుకర్, ఆర్థిక సాయం అందజేశారు.

## మినీ స్టేడియం పనులు

### ప్రారంభించాలని కలెక్టర్ కువినతి పత్రం అందజేత

జనసముద్రం న్యూస్, భీమారం: మంచిర్యాల జిల్లా భీమారం గ్రామపంచాయతీ పరిధిలో క్రీడాస్థలం లేకపోవడంతో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక కాంగ్రెస్ నాయకులు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోగా వారు వెంటనే స్పందించి భీమారం ఎమ్మార్వో గారికి స్థల సేకరణ చేయాలని ఆదేశించారు భీమారం ఎమ్మార్వో మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 138 లో మినీ స్టేడియం కు 5 ఎకరాల స్థలం కేటాయించారు నేటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో కేటాయించ స్థలంలో అక్రమార్కులు మట్టి తవ్వకాలు చేపట్టడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో స్టేడియం ఏర్పాటుకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున వెంటనే పనులు ప్రారంభించాలని కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్ భూనేని సుధాకర్ సూరం శ్యాంసుందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు



## సింగరేణి థర్మల్ ప్లాంట్ కార్మికుల సమస్యలపై చర్చలు

జనసముద్రం న్యూస్ జైపూర్: జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై బుధవారం నాడు హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి ఎన్వి రాజశేఖర్ రావు తో చర్చలు జరిపారు హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ భూనిర్వాసిత కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అలాగే ఎన్ టి పి సి లో అమలు చేస్తున్న అలవెన్స్ లు సింగరేణి థర్మల్ ప్లాంట్ లో కూడా అమలు చేయాలని ఈడి గారిని కోరారు కార్మికుల సమస్యలపై డిప్యూటీ లేబర్ కమిషనర్ 21 రోజుల వ్యాధిలో సింగరేణి సంస్థ చైర్మన్ తో మరియు డైరెక్టర్ పా సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు సమావేశం ఏర్పాటు చెయ్యని పక్షంలో సమ్మెకు వెళ్తామని హెచ్ఎంఎస్ నాయకులు తెలిపారు కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకులు తిప్పారపు సారయ్య అనిల్ రెడ్డి పవర్ ప్లాంట్ నాయకులు విక్రం ప్రదీప్ రెడ్డి సంపత్ సత్యనారాయణ పాల్గొన్నారు

## ధీన్ దయాల్ జయంతి వేడుకలు





జనసముద్రం న్యూస్ హుజురాబాద్ హుజురాబాద్ పట్టణంలో పండిట్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా సమర్పణ దివాస్ లో భాగంగా వారి చిత్రపటానికి పూల మాలవేసి వారికి నివాళులు సమర్పించి సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ నిర్వహించటం జరిగింది..ఇట్టి కార్యక్రమం ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు శ్రీ గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, బింగి కర్ణాకర్, అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు,ఉపాధ్యక్షులు తిప్పబత్తిని రాజు, సభ్యత్వ నమోదు కో ఆర్డినేటర్ కొలిపాక శ్రీనివాస్, కో కో ఆర్డినేటర్ నరాల రాజశేకర్,బూత్ అధ్యక్షులు మునిగంటి నాగరాజు, దేవేంద్ర, ఐత సందీప్, రమణ రెడ్డి, సాయికృష్ణ, అజార్ సినియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..వడ్రంగి పనిముట్ల కిట్ అందజేత ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనలో భాగంగా వడ్రంగి పనిముట్ల కిట్ ను ఎంపికైన లబ్ధిదారుడు శ్రీ రావుల వేణుకి జిల్లా అధ్యక్షులు శ్రీ గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేయటం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, బింగి కర్ణాకర్ , అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు తిప్పబత్తిని రాజు, సభ్యత్వ నమోదు కో ఆర్డినేటర్ కొలిపాక శ్రీనివాస్, కో కో ఆర్డినేటర్ నరాల రాజశేకర్,బూత్ అధ్యక్షులు మునిగంటి నాగరాజు, దేవేంద్ర, ఐత సందీప్, రమణ రెడ్డి, సాయికృష్ణ, అజార్ సినియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడ్డ అధికారులపై

## చట్టపరమైన చర్య తీసుకోవాలి వరద బాధితులకు న్యాయం చేయాలి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 25

మధిర తహశిల్దార్ కార్యాలయం ముందు వరద బాధితులు ధర్నా .భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం మధిర పార్టీ వారు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వరద బాధితుల ఈ ధర్నా లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు,మండల కార్యదర్శి మందా సైదులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ తుఫాన్ వర్షాలకు తొండలగోపరం గ్రామపంచాయతీలో వర్షానికి నీట మునిగిన ఇండ్లకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం కొంతమంది అర్హుల పేర్లతో పాటు నష్టపోయిన బాధితులకి కాకుండ కొందరి పెద్దమనుషులనూ లబ్ధిదారులుగా ఎంపిక చేయటం దురదృష్టకరమని అన్నారు. పూర్తి అర్హత ఉండి నష్టపోయిన వారిని సక్రమైన పద్ధతి లో ఎంపిక చేయకుండా అవినీతికి పాల్పడ్డ అధికారులపై చట్ట పరమైన చర్య తీసు కోవాలని,నిజమైన లబ్ధిదారులకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయని పక్షంలో మండల వ్యాప్తంగా వరద బాధితులను సమీకరించి తాసిల్దార్ కార్యాలయం ముట్టడి చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ సంద్భంగా మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో గారు వినతిపత్రం తీసుకొని వరద బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ రీ సర్వే చేసి లబ్ధిదారుల్ని గుర్తించి న్యాయం చేస్తామని ఇట్టి విషయాన్ని ఉన్నత



అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మద్దాల ప్రభాకర్ తెలప్రోలు రాధాకృష్ణ, పల్లేకంటి విల్సన్, సుధాకర్, కొండయ్య శివ,శ్రీను, గోపి, వరద బాధితులు తదితరులు పాల్గొన్నారు



## తొర్రూర్ లో ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు

తొర్రూర్ డివిజన్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 25

గౌరి దేవిని తొమ్మిది రోజులు పెళ్లి కాని ఆడపిల్లలు చిన్న పిల్లలు ముత్తైదువులు సంబురంగా ఆడుకునే ఆట బొడ్డేమ్మ పండుగ ప్రకృతి తో మనిషికి ఉండే సంబంధాన్ని స్పష్టంగా తెలిపే పండుగ ప్రత్యేకించి తెలంగాణ ఆడపడుచులకు అన్ని పండుగల కెల్ల పెద్ద పండుగ బతుకమ్మ ఆ బతుకమ్మ కి ముందు బొడ్డేమ్మ ను వేసి ఆడుకోవడం మన తెలంగాణ లో పురాతన కాలం నుండి వస్తున్న సాంప్రదాయం నేటి తరం పిల్లలు మరువకుండా వారికి ఆదర్శంగా బొడ్డేమ్మ ను ఆడుకుంటున్నారు మహిళలు 10వ వార్డు పరిధిలో గల భగత్ నగర్ కాలని లో పిల్లలు పెద్దలు మహిళలు ప్రతిరోజు ఆడుకుంటున్నారు ఈ కార్యక్రమం లో వార్డు మహిళలు ముద్దసాని శిరిష మలిశెట్టి రమాదేవి తోట సునిత రావుల సుమీల రావుల శ్రీలత రావుల స్వాతి చాట్ల నిహారిక నానెం కరుణ తోట రమాదేవి చాట్ల సుభద్ర చాట్ల పద్మ ముత్యం పూలమ్మ చింతనూరి దుర్గ మలిశెట్టి రామక్క రావుల వెంకటలక్ష్మీ ఎస్ కె రఫీ ఎస్ కె రసూలా ఎస్ కె శాంతాబాయ్ బిందూజ నివేదిత శరణ్య ఉషా ఐశ్వర్య తదితరులు ఈ బొడ్డేమ్మ వేడుకలో పాల్గోన్నారు .



## 28న జాతీయ లోక్ అదాలత్

## కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

### లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది.

### రాజీమార్గమే రాజామార్గం : పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,

జన సముద్రం న్యూస్ జైపూర్:

రాజీమార్గం రాజమార్గమని, కక్షకారుణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారు అన్నారు. ఈ మేరకు బుధవారం రోజున పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 28వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎమ్మెల్యే

## సొంత ఖర్చుతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి

### - అమలుకు నోచుకోని మధ్యాహ్న భోజన పథకం

### - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్



జనసముద్రం హుజురాబాద్: మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ఎమ్మెల్యే సొంత ఖర్చుతో ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని చేయలేదని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాజీమంత్రి అయినా ఈటల రాజేందర్ తన సొంత ఖర్చుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారని అలాగే ఇప్పుడున్న ఎమ్మెల్యే కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంక మరియు హుజురాబాద్ జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం సొంత ఖర్చుతో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దూరప్రాంతాల నుండి వచ్చిన చదువుకునే పేద విద్యార్థులని మధ్యాహ్న భోజన లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్థానిక ఎమ్మెల్యే స్పందించి వారి సొంత ఖర్చుతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ఒక ప్రకటనలో కోరారు..



## మహబూబాబాద్ పట్టణంలోని

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఈ సందర్భంగా హాస్పటల్ లోని మెడికల్ వార్డు, డయాలసిస్ సెంటర్, గైనిక్ వరల్డ్, క్యాన్సర్ బ్లాక్, డిఈఐసి, డిస్టిక్ ఎర్లీఇంటర్ వెన్షన్ సెంటర్, శిశు సంజీవని ప్రత్యేక నవజాతి, శిశు చికిత్స వార్డ్, ఐసీయూ లలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతూ అందుతున్న సేవల గురించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతి వార్డులో మందులు, కావలసిన వైద్య పరికరాలు, అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్లో, సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున జిల్లా ఆసుపత్రికి ప్రజలు అధికంగా రావచ్చని అందుకు డాక్టర్లు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు.వైద్య పరీక్షలు వెంటనే నిర్వహించి, మందుల పంపిణీ చేయాలని, హాస్పిటల్ కి వచ్చే వారికి మర్యాదపూర్వకంగా వైద్య సేవలు అందించాలన్నారు.మెడికల్ ల్యాబ్, ఫార్మసీ, ఇన్, అవుట్, పేషెంట్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట డిప్యూటీ సూపరింటెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.



## పోలింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్స్ అందజేయాలి..టీపీటీఫ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 25

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్స్ అందజేయాలని ఆర్డీవో అలివేలు కి టి పి టి ఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు ఘనపురం బిక్షపతి మాట్లాడుతూ హౌస్ ఆఫ్ పార్లమెంట్ (హెచ్ ఓ పి ) -24 పోలింగ్ విధుల్లో వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారని, వారు 12.05.2024 నుంచి 14.05.2024 వరకు విధుల్లో ఉన్నారని తెలియజేస్తూ పి ఓ లు రెండు రోజులు, ఓ పి ఓ లు ఒక రోజు శిక్షణ పొందారని తదనుగుణంగా పిఓ లకు 5 రోజులు ఓ పి ఓ లకు 4 రోజులకు డ్యూటీ సర్టిఫికెట్స్ ఇవ్వవలసి ఉన్నదని అన్నారు.పోలింగ్ సిబ్బందికి ఒక్కొక్కటిగా కాకుండా అందరికీ ఒకేసారి లిస్ట్ రూపంలో డ్యూటీ సర్టిఫికెట్స్ విడుదల చేయాలని ఆర్డిఓ ని కోరారు. దీని ప్రతిని మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సరెడ్డి రామలింగారెడ్డి నాయకులు రాచకొండ ఉపేందర్, కోడూరు శ్రీనివాస్, సజ్జనము వెంకటేశ్వర్లు, గునిగంటి శ్రీను, సోమ రవి, జి బాలచందర్ ,చిందం శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, ధనుంజయ నాయుడు,పి కరుణాకర్ పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవాలి: ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ .

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 25



ఈ నెల 28.09.2024 తేదీన జిల్లా కోర్ట్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నదని కావున జాతీయ లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసుల పై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గమే రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్ మరియు కోర్ట్ కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అలాగే న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలని అన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. కోర్ట్ ఆవరణలో ఈ నెల 28.09.2024 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందని అన్నారు.కావున ఈ అవకాశాన్ని రాజీ కాదగ్గ కేసులు ఉన్నవారు సద్వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు..



## అంత్యక్రియల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం( జన సముద్రం న్యూస్)సెప్టెంబర్ 25 పిచ్చోడ వైస్ ఎంపీపీ కొడప జలైజాకు, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ కోడప రామారావు వదిన భారతిబాయి మంగళ వారం అనారోగ్యంతో స్వర్గస్తులైనారు.ఇచ్చోడ మండలం తలమద్రి గ్రామంలో బుధవారం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.విషయం తెలుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలా బాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క వారి నివాసనికి వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంతకుముందు భారతిబాయి పార్థివ దేహానికి నివాళులర్పించి,వారి కుటుంభ సభ్యులను పరామర్శించి తన ప్రఘాడ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.భారతిబాయి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భోత్ ఇంచార్జ్ అడగజేందర్ సీనియర్ నాయకులు కోటేష్,సునీల్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## పి డి ఎస్ యు అర్థ శతాబ్ద వారోత్సవాల పోస్టర్ విడుదల

జనసముద్రం న్యూస్ హుజరాబాద్

పి డి ఎస్ యు 50వ అర్ధ శతాబ్ద వారోత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ కేంద్రంలోని గల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 50వ శతాబ్ద వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ జార్జి రెడ్డి ఆశయాలను పుణికిపుచ్చుకొని నేడు సమాజంలో జరుగుతున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఆడిటోరియం లో జరిగే భారీ సభను విద్యార్థి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పెన్షన్ అక్రోష్ మార్చ్ ని జయప్రదం చేయండి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 25 మానుకోట పట్టణ పరిధిలో నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం మరియు తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ల ప్రకటన.ఈ నెల 26 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సాయింత్రం 4 గంటల 30 నిమిషాలకు నిర్వహించే పెన్షన్ ఆక్రోష్ ర్యాలీ కి ఉద్యోగ ఉపాధ్యాయులు అదికంగా పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి అన్నారు.కంకర బోడ్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాద్యాయ శిక్షణ కార్యక్రమంలో అయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ స్కీం విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని తెలియజేయడం జరిగింది. టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. టీపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ డిఏలను వెంటనే ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు పూసపాటి నాగ ముని జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నాగరాజు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి రఫీక్,, టీఎస్ సీపీఎస్సీ మండల అధ్యక్షులు వీరన్న మమత.శంకర్, శ్రీను, రాము,ధనుంజయ, ఈ సమావేశంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి జిల్లా భాద్యులు ఉపేందర్ మరియు టీఎస్ యుటిఎఫ్ సంఘం బాధ్యులు పిఆర్టియుటిఎస్ సంఘం బాధ్యులు రాంజీ గునిగంటి శ్రీను నవత భవాని శంకర్ మధు విజయ్ సత్యనారాయణ సోమ గోవర్ధన్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రుడు పాల్గొనడం జరిగినది.

## జిల్లా ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏ

జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 25 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) రోగుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా కల్పించిన వసతులు , వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తొ కలిసి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య విభాగం, డి.ఈ.ఐ.సి., ఏసీ పేయింగ్ రూం లు,ఔట్ పోస్ట్, డెంటల్ విభాగంలో పరికరాలు, ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆస్పత్రిలో నేడు ప్రారంభించుకున్న నూతన పరికరాలు, విభాగాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్స, డెంటల్ విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని వీటిని ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రిలో పోలీసు ఔట్ పోస్టు, కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు, డెంటల్ పరికరాలు మొదలగు సేవలు కొత్తగా ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.గత 3 నెలలుగా జిల్లా ఆసుపత్రి, ఎంసిహెచ్ పనితీరు గణనీయంగా మెరుగైందని, ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శక్తుల చికిత్సలు, ఓపి సేవలు, డయాగ్నిస్టిక్ హబ్ ద్వారా పరీక్షల నిర్వహణ వంటివి పెరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం బలపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఎంసిహెచ్ లో గర్భిణుల కోసం టిఫా స్కానింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, అదే విధంగా జిల్లా ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ విభాగంలో సంక్లిష్టమైన క్షత్రియ చికిత్సలు చేయడానికి సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు ఉన్నారని, దంతాలకు కావిటి ఫీలింగ్, రూట్ కెనాల్ సర్జరీ నిర్వహణ జరుగుతుందని, కంటి శస్త్ర చికిత్సల పరికరాలు అందుబాటులోకి వచ్చాయని వీటిని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించే దిశగా వైద్యులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారని ఎమ్మెల్యే ప్రశంసించారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని 150 పడకల



ఆసుపత్రికి పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆర్. ఎం .ఓ డాక్టర్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణపవరం బ్రిడ్జి నిర్మాణ పనుల్ని పరిశీలించిన. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**బ్రిడ్జి నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు అవస్థలు**

**తాత్కాలిక డ్రైవర్షన్ రోడ్డు నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్**

**అధికారుల పర్యవేక్షణ లోపంతో బ్రిడ్జి నాణ్యత పనుల్లో అక్రమాలు - ఇసుక వాడకుండా పూర్తిస్థాయిలో డస్ట్ తో నిర్మాణం**

**బ్రిడ్జి నిర్మాణ ప్రదేశంలో రాకపోకలకు అవస్థలు పడుతున్న ప్రజలు**

జనసముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి, సెప్టెంబర్ 25

గణపవరం బ్రిడ్జి నిర్మాణ ప్రదేశంలో తాత్కాలిక డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడం మూలాన మూడు మండలాలకు నిత్యం ప్రయాణాలు సాగించే ప్రజలు రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, బుధవారం మండల పరిధిలోని గణపవరం గ్రామం నందు నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను వారు పరిశీలించారు, బ్రిడ్జి నిర్మాణానికి ప్రాథమికంగా మొదటి దశలో పకడ్బందీగా డైవర్షన్ రోడ్డు నిర్మాణం చేసిన తర్వాతనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాల్సిన గుత్తేదారు ఎలాంటి డైవర్షన్ రోడ్డు నిర్మాణం చేయకుండా బ్రిడ్జి పనులు చేపట్టడం సరైంది కాదని, బ్రిడ్జి నిర్మాణ ప్రదేశంలో అధికారుల పర్యవేక్షణ లోపంతోటే ఇంత కాలంగా డ్రైవర్షన్ రోడ్డు నిర్మాణం జరగలేదని తద్వారా అటువైపుగా ప్రయాణం సాగించే వాహనదారులు రైతులు విద్యార్థులు ప్రతినిత్యం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, అదేవిధంగా బ్రిడ్జి నాణ్యత విషయంలో కూడా అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని బ్రిడ్జి నిర్మాణాన్ని ఇసుక వాడకుండా పూర్తిగా డస్ట్ తోటే నిర్మాణం చేస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మిస్తున్నారని స్థానికులు తన దృష్టికి తెచ్చారని వారన్నారు, మూడు మండలాలు 20 గ్రామాలకు ప్రధాన రహదారిపై ఉన్న ప్రాధాన్యత కలిగిన బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన ప్రమాదాలు చోటుచేసుకునే పరిస్థితి



ఉందని కావున తక్షణమే అధికారులు బ్రిడ్జి నాణ్యత విషయంలో ప్రత్యేకంగా పరిశీలన చేయాలని వారు కోరారు, అదేవిధంగా తాత్కాలిక డైవర్షన్ రోడ్డు నిర్మాణ లోపం కారణంగా ఇప్పటికే ఇటువైపుగా ప్రయాణం సాగించే అనేకమంది చిన్నచిన్న ప్రమాదాలలో గాయాలు పాలయ్యారని అదేవిధంగా వర్షాకాలంలో వాగు ద్వారా వచ్చే వరద నీటి ప్రవాహాన్ని అధికార యంత్రాంగం మరియు సదరు గుత్తేదారు అంచనా వేయకుండా నిర్మాణ పనులు కొనసాగించడంతో స్థానిక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతూ చుట్టుపక్క గ్రామాల నుండి తమ ప్రయాణం చేయవలసి వస్తుందని తన దృష్టికి తెచ్చారని వారు తెలిపారు, తక్షణమే నాణ్యత ప్రమాణాలతో గణపవరం వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులను శరవేర్గంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు గుత్తేదారు మరియు అధికార యంత్రాంగం కృషి చేయాలని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు సుంకర అజయ్ కుమార్, తాడువాయి సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ఎల్పీ రామయ్య, మండల ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, గౌని శీను, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ సెప్టెంబర్ 30 న జరిగే మహాధర్నా ను విజయవంతం చేయండి

### హమాలీ లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 25 మహబూబాబాద్ జిల్లా పట్టణ పరిధిలో హమాలి కార్మికులకు ఉపాధి తో కూడిన సమగ్ర చట్టం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్. వర్కర్స్ ఫెడరేషన్(ఐ ఎఫ్ టి యు అనుబంధం) రెండు సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలంలోని కంబాల పల్లి గ్రామంలో హమాలీ లతో గోడ పత్రికలు ఆవిష్కరణ చేయడం ఈ సందర్భంగా హమాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పర్వత కోటేష్ లు మాట్లాడుతూ. నిత్యం బరువులు మోసే హమాలీ లకు ఎలాంటి పని భద్రత,సంక్షేమ బోర్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దుర్భరమైన జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక సంవత్సరాలుగా పాలకుల దృష్టికి సమస్యలు తీసుకెళ్తున్నప్పటికి ని పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఒకరోజు హమాలీ లు సమ్మె చేస్తే ప్రజాజీవనం స్తంభించి పోతుందని అన్నారు. ఇలాంటి ఇప్పటికైనా ప్రభుత్వం హమాలీ మిల్ వర్కర్స్ కు ఉపాధి తో కూడిన సమగ్ర చట్టం,సంక్షేమ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని,పిఎఫ్, ఈ ఎస్ ఐ,గ్రాట్యూ టీ, బోనస్,ప్రమాద బీమా కల్పించాలని,50 సంవత్సరాల వయసు



పైబడిన హమాలీ లకు నెలకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని,ఇండ్లు లేని హమాలీ లకు పక్కా గృహాలు మంజూరు చేయాలని,హమాలి కార్మికులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.హమాలి కార్మికుల సమస్యలపై ఈనెల 30 న హైదరాబాదులో జరిగే మహాధర్నకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని. పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హమాలి కార్మికులు.. నీలం భద్రయ్య హుస్సేన్ శ్రీరాములు యుగంధర్ సత్యం వెంకన్న ప్రవీణు ప్రదీప్ రాజు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి..,వి. భరత్ బాబు ఉపాధ్యాయుడు

జనసముద్రం న్యూస్ మునగాల మండల ప్రతినిధి 25 మునగాల మండలం జగన్నాధపురం యు పి ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వక్కంతుల భరత్ బాబు చింతలపాలెం మండలం దొండపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కబడ్డీ క్రీడా దుస్తులను బుధవారం రోజున బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలని అప్పుడే విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఆయనను అభినందించారు..





## గూడూరు మండలం అప్పరాజుపల్లి గ్రామంలో ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగంపై, రాజరాజేశ్వరి మిల్లు పై చర్యలు తీసుకుంటాం - రాష్ట్ర టాస్క్ ఫోర్స్ సివిల్ సప్లై ఆఫీసర్ ఎం ప్రభాకర్..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 25

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అప్పరాజుపల్లి గ్రామంలో ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం చేసిన రాజరాజేశ్వరి మిల్లు యజమానిపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర టాస్క్ పోస్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ ఎం ప్రభాకర్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని అప్పరాజుపల్లి గ్రామంలో ఉన్న రాజరాజేశ్వరి మిల్లును జిల్లా అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ 2022  under23 రబీ సీజన్లో, అదేవిధంగా 2023ు 24 ఖరీఫ్ సీజన్లో రాజరాజేశ్వరి మిల్లుకు ధాన్యం ఇచ్చామని, మా రికార్డు ప్రకారం 2022ు23 మేమిచ్చిన ధాన్యం ఇచ్చామని,ఇప్పటివరకు రాజరాజేశ్వరి మిల్లు నుండి ఒక్క బియ్యపు గింజ కూడా మాకు అందజేయలేదని,దీనికి సంబంధించిన ధాన్యాన్ని పరిశీలించగా ఆ ధాన్యం మిల్లులో లేదని,దానిలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించగా అది 2022ు 23రభికి సంబంధించిన ధాన్యం కాదని ,2022ు2023 ఖరీఫ్ కు సంబంధించిన ప్రభుత్వ ధాన్యం 9.56.73000. కోట్ల విలువ చేసే ప్రభుత్వ ధాన్యం రైస్ మిల్లులో కనబడకపోవడంతో షాక్ అయ్యారు.2022-23,2023-2024 సంబంధించిన ప్రభుత్వ ధాన్యం 9.56.73000/- కోట్లు స్వాహా చేశారని,ఇప్పటి వరకు సివిల్ శాఖకు బియ్యం పంపిణీ చేయకపోవడంతో ప్రభుత్వ యంత్రాంగాన్ని పూర్తిగా మోసం చేసే విధంగా పాల్పడినందుకు రాజరాజేశ్వరి రైస్ మిల్లు ఓనర్ పై గూడూరు పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు పెడతామని సివిల్ సప్లై ఆఫీసర్ తెలిపారు.



## పిల్లలకు కలిగే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు

### అంగన్వాడి కేంద్రంలో సూచించిన

### జన్నారం మండల వైద్యాధికారి ఉమా శ్రీ

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 25జన్నారం మండలం తపాలాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు కలిగే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను అంగన్వాడి టీచర్లకు తెలియజేశారు. బుధవారం తబలాపూర్ అంగన్వాడి కేంద్రంలోని చిన్నపిల్లల ఎత్తు బరువు కొలతలు అంగన్వాడి టీచర్లచే తీయించి పోషకాహార లోపం గల చిన్నారులను గుర్తించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నుండి చిన్నపిల్లలను ఆరోగ్యంగా చూసుకోవాలని, అంగన్వాడి టీచర్లకు, తల్లిదండ్రులకు పోషకాహార లోపం వల్ల పిల్లలకు కలిగే వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సందీప్, పల్లవి ఎంఎల్ హెచ్ పి లు, కొల్లూరి కమలాకర్, మాధవి, ఆరోగ్య కార్యకర్తలు, కవిత, సునీత, శ్రీ వాణి అంగనవాడి టీచర్లు, లలిత ఆశ కార్యకర్త, చిన్నపిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల మహా ప్రసాదం లడ్డు పై కువిమర్శలు చేస్తున్న దుష్ట శక్తులను భక్తులు తరిమి కొడతారు జాగ్రత్త.



జన సముద్రం సెప్టెంబర్ 25 బ్యూరో చీఫ్ టి. జి ఎపీ. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు అత్యంత భక్తితో స్వీకరించే తిరుమల శ్రీవారి మహా ప్రసాదం తిరుపతి లడ్డు వందల సంవత్సరాలుగా ప్రపంచ ప్రఖ్యాతి చెందినది. తిరుమల వెళ్ళలేని వారు సైతం కనీసం స్వామివారి మహా ప్రసాదం లడ్డు స్వామివారి భక్తుల ద్వారా స్వీకరించిన వారు సైతం ఆ ప్రసాదం భుజించి శ్రీనివాసుని దర్శించుకున్నట్లుగా సంతృప్తి చెందుతారు. అటువంటి దివ్యమైన మహా ప్రసాదానికి అపచారం జరుగుతోందని మీడియా, సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న భక్తులు తీవ్ర మనోవేదనచెందుతున్నారు.మహా ప్రసాదానికి అపచారం చేసిన దైవ ద్రోహులకు శాస్తి జరిగినప్పటికీ ఆసంగతి మరచిన ప్రబుద్ధులు ఇంకా ప్రజలను వంచించాలని ప్రయత్నించడం వారి అవివేకమే అవుతుందని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శి బి. రామాచార్యులు పేర్కొన్నారు. కోట్లాదిమంది ప్రజలు ఆరాధించే తిరుమల తిరుపతి స్వామి వారి కి అపచారం చేద్దామని చూసేవారికి పతనం తప్పదని రవికుమార్ శర్మ తెలిపారు.



## ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో మొక్కలు పంపిణీచేసినట్ చైర్మన్

జన సముద్రం జిల్లా ప్రతినిధి:ుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు భువనగిరి పట్టణంలోని స్థానిక 19, 20, 21, మరియు 35వ వార్డుల యందు ఇంటింటికి పూల మొక్కలు మరియు పండ్ల మొక్కలను దానిమ్మ, ఉసిరి, మందార, జామ, నిమ్మ, మల్లెపువ్వు మరియు ఇతరతర చెట్లుచైర్ పర్సన్ పోతంశెట్టి వేంకటేశ్వర్లు గారు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేయబడుతాయని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇట్టి మొక్కలను నాటి మరియు వాటి యొక్క సంరక్షణ బాధ్యతలు చూసుకోవాల్సిందిగా కోరుతూ, అందరూ కూడా పర్యావరణ పరిరక్షణ కొరకై కంకణ బదులు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ వార్డు సభ్యులు శ్రీమతి వడిచేర్ల లక్ష్మి కృష్ణ గారు, శ్రీమతి పచ్చాల హేమలత జగన్ మోహన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ , వార్డు అధికారులు, పురపాలక అధికారులు, రిసోర్స్ పర్సన్లు, సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఇండస్ట్రీస్ సబ్సిడీ నిధులు విడుదల చేయాలి, కులాంతర వివాహాల చేసుకున్న వారికి 10లక్షలు నిధులు మంజూరు చేయాలి.

**మద్దెల దినేష్**






జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 25 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) పెద్దపల్లి జిల్లా సమితి పక్షాన బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం విగ్రహం ముందు దళిత కుల పోరాట సమితి పక్షాన దళితుల సమస్యలు నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం దళిత కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ కో కన్వీనర్ బండారి సదానందం మాట్లాడుతూ దళిత వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై వారు అసహనం వ్యక్తం చేశారు దళితులపై చిన్న చూపు చూస్తూ వివక్ష ప్రదర్శిస్తున్నారని గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన దళితులకు అంబేద్కర్ అభయ హస్తం పథకం పేరుతో 12 లక్షల రూపాయలు దళితుల అభ్యున్నతి కోసం పాటుపడతామని చెప్పి ఇంతవరకు దాని పూసే ఎత్తకపోవడం దురదృష్టకరమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా 2018 నుండి పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలను ఇంతవరకు కూడా మంజూరు చేయకపోవడంతో అర్హులైన దళితులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సీ కార్పొరేషన్ రుణాలను యుద్ధ ప్రాతిపదికన నిధులను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం అమలుతో పాటు మరియు రాష్ట్ర అసెంబ్లీలో జనాభా ఆధారంగా బడ్జెట్ను కేటాయింపు చేయాలని వారన్నారు. ప్రైవేట్ రంగాల్లో దళితులకు రిజర్వేషన్లు అమలు చేసి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను నిలిపివేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ లను అర్హులైన వారికి అందజేయలేదని అందులో ముఖ్యంగా ఎక్కువ శాతం నిరుపేద దళితులు ఉన్నారని చాలామందికి ఇల్లు లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న దళిత సామాజిక నిరుపేద వర్గాలను దృష్టిలో పెట్టుకొని త్వరితగతంగా అర్హులైన నిరుపేద దళితులకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ ఇండస్ట్రీ సబ్సిడీ నిధులను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాల్లో కొన్ని ప్రభుత్వ శాఖ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు అగ్రవర్ణాలకు చెందిన వారు దళిత సామాజిక వర్గాలకు చెందిన కిందిస్థాయి సిబ్బందిని కార్మికులను కేవలం దళితులు అని అనేక అవమానాల గురి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాంటి వారు పద్ధతులు మార్చుకోకపోతే డిహెచ్పిఎస్ రక్షణ ఆయా కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అగ్రవర్ణాలకు చెందిన అధికారులను హెచ్చరించారు. కులాంతర వివాహాలు చేసుకున్న యువతి యువకులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి 10 లక్షల రూపాయల నిధులను కేటాయించి వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా భద్రత కల్పించి ఆదుకోవాలని పేర్కొన్నారు. 76 సంవత్సరాల భారతదేశ స్వాతంత్ర్యంలో దళితులపై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని, ఎక్కోడో ఏదో ప్రాంతంలో దళితులు వివక్షకు గురుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు దళితులను ధనికులను చేయాలనే ఒక దృఢ సంకల్పంతో ముందుకు పోవాలని కానీ దళితుల పై దాడులు జరుగుతుంటే ప్రేక్షక పాత్ర వహించడం సరి కాదని దినేష్ ప్రభుత్వాలని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు బొద్దుల రమేష్, ఎర్రల రాజయ్య, శనిగరపు తిరుమల, రమేష్, శ్రీనివాస్, సురేష్, రాజయ్య, మల్లేష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి పోరాటాలు ఉద్యమాలు కొత్తేమి కాదు.

### అఖిలపక్ష నాయకుల అరెస్టును ఖండిస్తూ బేషరతుగా విడుదల చేయాలి.







జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 25 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బయ్యారం పట్టణ కేంద్రం లో గల సిఎంసి సిఎంసి ల్యాండ్ విషయంలో భాగంగా అఖిలపక్ష నాయకులు కార్యచరణ ప్రకటించగా అఖిలపక్ష నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టులు చేసి వేరే మండలాల పోలీస్ స్టేషన్ లకు తరలించడం జరిగింది అఖిలపక్ష నాయకుల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో బి ఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన అఖిలపక్ష నాయకులని బే షరతుగా విడుదల చేయాలని లేని పక్షంలో అఖిలపక్షం బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయ్యారం గ్రామ ప్రజలను కలుపుకొని రాస్తారోకోలు ధర్నాలు చేయడం జరుగుతుంది చట్టపరంగా సిఎంసి ల్యాండ్ గ్రామ ప్రజలకు చెందే వరకు అఖిలపక్షం తరఫున బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది బిఆర్ఎస్ పార్టీకి పోరాటాలు ఉద్యమాలు కొత్తేమి కాదు అరెస్టు చేసిన కొద్దీ రెట్టింపు ఉత్సాహంతో ఉద్యమస్ఫూర్తితో పోరాటం చేయడం జరుగుతుంది ప్రశాంతంగా ఉన్న బయ్యారం మండలంలో పోలీసు బలగాలు జిల్లా కేంద్రం నుండి భారీ ఎత్తున దిగి కబ్జాకోరులకు ప్రొటెక్షన్ కల్పిస్తూ మండల కేంద్రంలో తిరుగుతూ గ్రామ ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు కాబట్టి పోలీసు వ్యవస్థ కూడా న్యాయపరంగా పోరాడుతున్న అఖిలపక్షానికి సహకరించాలని కబ్జాకోరులకు సహకరించొద్దని పత్రికాముఖంగా అక్రమ అరెస్టు లను ఖండించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఆంగోత్ శ్రీకాంత్ నాయక్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ బాలాజీ పేట మాజీ సర్పంచ్ జగన్ కొత్తపేట మాజీ సర్పంచ్ ఇర్పా మమతా రాజేష్ సింగారం శ్రీను బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు భానుతు లక్ష్మణ్ నాయక్ రావూరి శరత్ కేస సందీప్ రాయల రాజేశ్రేషపాకుల వెంకన్న ఇస్లావత్ వీరన్న కీర్తి ఉదయ్ రేఖ యాకన్న నీలారపు సంపత్ పుల్లూరి సుధాకర్ తదితరులు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## గంధమల్ల వద్ద ప్రత్యేక పూజలు

### వాటర్ జలకలను సంతరించుకున్న కాలువలు,చెరువులు,కుంటలు

### విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు, రైతులు

జన సముద్రం జిల్లా ప్రతినిధి:యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువులోకి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి చొరవ తో చెరువు నిండి మత్తడీ దూకుతుండడంతో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.మల్లన్నసాగర్ నుండి గంధమల్ల కు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు మార్కెట్ కమిటీ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని,ఎంపీ చామల కిరణ్ కుమార్ గారిని కోరగా,,కోరిన 10 గంటలల్లో నీటిని విడుదల చేసారు.దీంతో ఆలేరు నియోజకవర్గ ప్రజలు,రైతులు సంతోషం వ్యక్తం చేశారు.గంధమల్ల చెరువు నిండి మత్తడి పోస్తూ కింద ఉన్నటువంటి పలు గ్రామాల చెరువులు, కాలువలు, నిండి జలకళ ను సంతరించుకుంటున్నాయి.అంతముందుకు జగదేవ్ పూర్, మండలం గంధమల్ల సమీపంలో ఉన్నటువంటి మదన దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ రాష్టం ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి ప్రజలు రైతులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## దళిత బంధు మంజూరు పై జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడాలి.

### దళిత బంధు బాధితుల ఆవేదనలు మంత్రి ఆలకించాలి.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 25 సెప్టెంబర్

దళిత బంధు సాధన సమితి హుజురాబాద్ మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సచివాలయంలో తొలిసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత బంధు పై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నాడని తెలిసి తెలంగాణ సచివాలయం కు రావడం జరిగింది. అయితే ఈ సమీక్ష సమావేశంలో దళిత బంధు మంజూరు పై జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడాలని దళిత బంధు బాధితులు కోరడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా రెండో విడత దళిత బంధు గురించి సమావేశంలో మాట్లాడుతానని తెలిపారు. ఖమ్మంలో మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో ఈనెల 16న ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క 15 కోట్ల 62 లక్షల 32 వేల 620 గల దళిత బంధు రెండో విడత చెక్కులు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. కాగా హుజురాబాద్ నియోజకవర్గం లోని పైలెట్ ప్రాజెక్టు కూడా పూర్తిస్థాయిలో మంజూరు చేసి దళితుల అభ్యున్నతికి దోహదపడాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని పొన్నం ప్రభాకర్ కు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొగిలా మహేష్ హుజురాబాద్ సాధన సమితి సభ్యులు కొలుగూరి సురేష్, కొలుగూరి నరేష్, ఇనుగాల బిక్షపతి, అంబాల కుమార్, ఎల్క పెల్లి ఉదయ్ కుమార్, పాత రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మల్ రెడ్డి రోశమ్మ మృతి బాధాకరం

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

జనసముద్రం న్యూస్, మునగాల ప్రతినిధి, సెప్టెంబర్ 25 మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మల్ రెడ్డి ప్రతాపరెడ్డి మాతృమూర్తి మాల్ రెడ్డి రోశమ్మ మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, బుధవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో ప్రతాప్ రెడ్డి నివాసం నందు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందిన రోశమ్మ మృతదేహంపై వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా రోశమ్మ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నానని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు సుంకర అజయ్ కుమార్, తాడువాయి సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు, టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ఎల్ పి రామయ్య, మండల ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, కట్టా సతీష్ ,గౌని శ్రీనివాస్ ,శ్రీనివాస్ రెడ్డి, నరేష్ , తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యం తో బాధ పడుతున్న బీసీ

## మైనారిటీ నాయకున్ని పరామర్శించిన యెనుముల

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మాచర్ల పట్టణ బీసీ మైనారిటీ నాయకుడు పఠాన్ బాబు ఖాన్ ని మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి బుధవారం అతని ఇంటికి వెళ్ళి పరామర్శించటం జరిగింది. ఈ సందర్భంగా కేశవరెడ్డి ఇలాంటి కార్యకర్తలకు ప్రభుత్వం సహాయం చేయాలని అన్నారు.



## టిడిపి నాయకులు సూర్యనారాయణ రెడ్డి ని

## పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

జనసముద్రం న్యూస్ గాలివీడు, సెప్టెంబర్ 25 :

గాలివీడు మండలం పడమటికోణ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... సూర్యనారాయణ రెడ్డి పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారని ఆయన అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరంగా ఉందన్నారు. సూర్యనారాయణ రెడ్డి అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానన్నారు.



## భారతీయ జనతా పార్టీ

## ఆఫీసులో పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు.

జనసముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబర్ 25.బుధవారం రోజు మాచర్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆఫీస్ నందు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా, భారతియ జనతా పార్టీ నాయకులు, మరియు కార్యకర్తలు, ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏకాత్మత మానవత సిద్ధాంతంతో, అంత్యోదయ అనే సిద్ధాంతంతో, భారతీయ జనతా పార్టీకి గట్టి పునాదులు వేసిన మహానీయుడని, ఆయన అడుగుజాడల్లో నరేంద్ర మోడీ సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సర్వ వ్యాప్తి, సర్వ స్పర్శి, అనీ ప్రజలకు అన్ని వర్గాల వారికి, అన్ని మతాల వారికి, ప్రాంతాలకు అతీతంగా సుపరిపాలనను అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఓర్స్ క్రాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కూని శెట్టి వెంకటేశ్వర్లు, దుర్గి మండల అధ్యక్షులు వెలదండి శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్, యువ మోర్చా అధ్యక్షులు మారం వంశీకృష్ణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు జవిశెట్టి బ్రహ్మయ్య, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ ప్రభుత్వ ఫలాలు అందుతాయి

లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్,25

కూటమి ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడ మత్యులు ఆంధ్రప్రదేశ్ గారి ఆదేశలో నియోజగ వర్గం లోని ప్రతి గ్రామములలో మారుమూల ప్రాంతంలో తాగునీటి సమస్యలలో ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు శరవేగంగా అందుతున్నాయి అని చెప్పారు టిడిపి రాజంపేట పార్లమెంటు తెలుగు యువత అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శ్రీ తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వంద రోజుల పాలనలో ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టిన సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలో ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేసి ప్రభుత్వ విధానాలను, సిఎం చంద్రబాబు సంకల్పాన్ని వివరించారు. ఈ ప్రభుత్వం వంద రోజుల్లో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడం జరిగింది. మండలం లోని టీడీపీ నాయుకులు మాజీ చైర్మన్ శ్రీ తోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలి మాట్లాడుతూ ఇకపై కూడా ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణం గా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చంద్రబాబు హామీ ఇస్తున్నారు అని తెలియజేశారు. గత పాలనలో పాలకులు అన్ని రంగాలలో మన రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. చంద్రబాబు సారథ్యంలో మంచి పాలన దిశగా మన రాష్ట్రం అభివృద్ధి వైపు మార్గదర్శకాలు చేస్తున్నారు అని పేర్కొన్నారు .






## పసుపులేటి బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో తాళ్లపల్లి గ్రామంలో స్వచ్ఛ తాహి సేవ, 9వ రోజు కార్యక్రమం.

జనసముద్రం న్యూస్ మాచర్ల రూరల్ సెప్టెంబర్ 25.

బుధవారం రోజు తాళ్లపల్లి గ్రామపంచాయతీలో స్వచ్ఛతా హి సేవ 9 వ రోజు కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పసుపులేటి బ్రహ్మనాయుడు, మరియు పంచాయతీ సెక్రెటరీ వెంకట్రామయ్య, మరియు సంఘమిత్ర రీసెర్చ్ ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారి మేనేజర్ యం. కోటేశ్వరరావు, మరియు శానిటేషన్ వర్కర్స్, గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు. ఈరోజు కార్యక్రమం రోడ్లు మీదకి డ్రైనేజీ, వర్షాలకు పొంగటం వలన రోడ్ల మీదకి వర్షపు నీరు రాకుండా కాలువలు క్లీన్ చేయించడం, మరియు ఇంటింటికి చెత్త తీసుకోవడం కార్యక్రమం నిర్వహించారు. అలాగే వీధి లైట్లను రిపేరు చేయించి, వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడం జరిగిందనీ, తెలిపారు.



## గాలివీడు లో సీ జీ ఎఫ్ తో ఆలయాల అభివృద్ధి

జనసముద్రం న్యూస్ గాలివీడు, సెప్టెంబర్ 25 పురాతన శిథిలావస్థకు చేరిన దేవాలయాలను సిజీఫ్ నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి విశ్వనాథం బుధవారం పేర్కొన్నారు. గాలివీడు మండల పరిధిలోని పలు దేవాలయాలను పరిశీలించారు.జిల్లా వ్యాప్తంగా దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలకు దరఖాస్తులు వస్తున్నాయని 50 ఏళ్లు పైబడి నిర్ణయింపడిన ఎలాంటి ఆదాయ వనరులు లేని దేవాలయాలకు, మాత్రమే ధూపదీప నైవేద్య పథకం మంజూరుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల మండలం.నరసరావుపేట జిబిఆర్ హాస్పిటల్ నందు ఇటీవల మోకాలు శస్త్ర చికిత్స చేయించుకున్న రెంటచింతల మండలం మంచికల్లు గ్రామానికి చెందిన మద్దిగపు వెంకట నరసమ్మకు 2,17,000 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం అందించారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, గోగుల వెంకట రామిరెడ్డి పాల్గొన్నారు.




## జిల్లా స్థాయిలో మెరిసిన గౌతమ్ స్కూల్ విద్యార్థులు

జన సముద్రం న్యూస్ గాలివీడు, సెప్టెంబర్ 25:-

అన్నమయ్య జిల్లా స్థాయిలో జరిగిన %ూ + ఖీ ×% వివిధ క్రీడా పోటీల్లో గాలివీడు మండలం గౌతమ్ స్కూల్ విద్యార్థులు రాణించారు.అండర్ 14 వాలీబాల్ తరుణ్, బాట్మెంటన్ అండర్ 14 సింగిల్స్ లో శశివర్ధన్, అండర్ 14 చెస్ చాంపియన్ సూర్య ప్రతాప్, విజయం సాధించారు. ఈ విజయానికి కారణం అయిన పీ ఈ టి పవన్ కుమార్ నాయక్ ను స్కూల్ యాజమాన్య%శీ% సైజు థామస్, షింటో ఇమాన్యుల్ లు అభినందించారు. ఇలాంటి విజయాలు ఇంకా సాధించాలని వారు అన్నారు.




## పసుపులేటి బ్రహ్మనాయుడు

## ఆధ్వర్యంలో తాళ్లపల్లి గ్రామంలో స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమం


జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్ , సెప్టెంబర్ 25.

బుధవారం రోజు తాళ్లపల్లి గ్రామ పంచాయతీలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుపులేటి బ్రహ్మనాయుడు మరియు పంచాయతీ సెక్రెటరీ వెంకట్రామయ్య, సంఘమిత్ర రీసెర్చ్ ట్రైనింగ్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారి మేనేజర్ యం. కోటేశ్వరరావు, మరియు శానిటేషన్ వర్కర్స్, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు. ఈరోజు 9వ రోజు కార్యక్రమంలో భాగంగా రోడ్లు మీదకి డ్రైనేజీ, వర్షాలకు పొంగటం వలన రోడ్ల మీదకి వర్షపు నీరు రాకుండా కాలువలు క్లీన్ చేయించడం, మరియు ఇంటింటికి చెత్త తీసుకోవడం కార్యక్రమం నిర్వహించారు. అలాగే వీధి లైట్లను రిపేరు చేయించి, వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



## 6వ వార్డు లో జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో "ఇది మంచి ప్రభుత్వం" అనిపించుకుంది కూటమి సర్కారు. దిగ్విజయంగా 100 రోజులు ప్రజా పరిపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచనల మేరకు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం మాచర్ల పట్టణం, 06 వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, పట్టణ 69వ బూత్ ఇంచార్జ్ దేగల కమలాకర్,దేగల యాకోబు పేరు పోగు దావీదు ,వార్డు సచివాలయ సిబ్బంది, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరద బాధితులకు సిటీ కేబుల్ అసోసియేట్ సభ్యుల బాసట

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 25, విజయవాడ.


వరద బాధితులకు సిటీ కేబుల్ (సిటీ సిరి డిజిటల్ నెటవర్క్),అసోషియేట్ సభ్యులు బాసటగా నిలిచారు. సీఎం సహాయనిధికి రూ.15 లక్షల నూట పదహార్లు విరాళాన్ని ఇచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును సిటీ కేబుల్ ఎండీ దండమూడి కృష్ణమోహన్ కలిసి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వరద బాధితులకు అండగా నిలిచినందుకు సీఎం చంద్రబాబు నాయుడు సిటీ కేబుల్ ఎండీ కృష్ణమోహన్ ని అభినందించారు.



## చెడిపోయిన కల్వర్టును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల.పట్టణంలోని నారాయణ స్కూల్, ఎస్బిఐ బ్యాంక్ దాటిన తర్వాత రామాటాకీస్ లైన్ లో ఒకచోట కల్వర్టు చెడిపోయి ఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టి కి ప్రజలు తీసుకెళ్ళారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు ని బుధవారం అక్కడికి పంపించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో చైర్మన్ సంబంధిత మున్సిపల్ అధికారులతో వచ్చి చెడిపోయిన కల్వర్టు స్థలాన్ని పరిశీలించి పనులు ప్రారంభి స్తామని తెలిపారు.

## పండిట్ దీన్ దయాల్ శత జయంతిని ఘనంగా జరిపిన కూటమి నాయకులు




లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25:
లక్కిరెడ్డిపల్లి మండలం జడ్పిటి హైస్కూల్ నందు బిజెపి కృష్ణయ్య అధ్యక్షతన హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు టిడిపి ప్రచార కార్యదర్శి విశ్వనాథ్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు అలాగే అక్కడి వచ్చిన నాయకులకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ బాల్యం చదువులు గురించి అలాగే అయన చేసిన సమాజ సేవ, మనదేశ ఉన్నతిని పెంచిన మనిషి అని ఎంతోమంది పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుడు అని ఇలాంటి మహనీయులు పుట్టిన దేశంలో మనం పుట్టడం గర్వకారణం అని అన్నారు పండిట్ గురించి తెలుసుకొని అయన శత జయంతి ఉత్సవాలలలో పాల్గొనడం మా అదృష్టం అని వక్తలు తెలియజేసారు ఉత్తమ ఉపాధ్యాయుడని, ఆయన్ను చూసి ఎంతో మంది ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించరని తెలియ జేశారు

ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి షఫీ నాయక్, జై చంద్ర నాయుడు, హరి పుల్ల, స్కూల్ చైర్మన్ విజయ మోహన్, మద్దుల రామచంద్రయ్య,నాగరాజు, విజయ భాస్కర్, ముబారక్, బిజెపి గంగయ్య మసూద్, జెకె రెడ్డి, షేక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు

## పకృతి వ్యవసాయం చేయండి పంట దిగుబడి పెంచండి

లక్కిరెడ్డిపల్లె రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25
మండల పరిధిలోని గంగనపల్లి గ్రామంలో పంట పొలాల్లోకి రైతులకు అవగాహన కొరకు పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అనుబంధ సంస్థలు డీ ఏ వో చంద్ర నాయక్, జయ రాణి, ఏవో రమేష్ బాబు, ఏఈఓ హరిత వ్యవసాయాన్ని లాభసాటి చేయాలంటే పకృతి నుంచి వస్తున్నటువంటి సేంద్రియ ఎరువులను, జీవామృతాన్ని, పశువుల పేడను వాడి పంట దిగుబడి పెంచుకోవాలని సూచించారు చీడపీడలు పంటకు దరి చేరవని, రసాయన ఎరువులు వాడొద్దని రైతులకు సూచించారు,జీవామృతం




తయారు చేసుకునే విధానాన్ని వివరించారు
ఈ కార్యక్రమంలో అధికారులు రైతులు పాల్గొన్నారు

## 64వ బూత్ లో జరిగిన “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం



జనసముద్రంన్యూస్,సెప్టెంబర్25,పల్నాడుజిల్లా, మాచర్ల. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాలతో 64 వ బూత్ లో “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ 100 రోజుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, చేపట్టిన కార్యక్రమాల గురించి ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మదర్ సాహెబ్ మరియు టీడీపీ సీనియర్ మైనారిటీ నాయకులు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజకీయాల్లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ కొత్త ఒరవడిని సృష్టించారు

### సీనియర్ బిజెపి నాయకులు అరమాటీ శివగంగి రెడ్డి

రాయచోటి టౌన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 25 అన్నమయ్య జిల్లా రాయచోటి లో బిజెపి శ్రేణులతో కలిసి బిజెపి సీనియర్ నాయకులు అరమాటి శివగంగి రెడ్డి బిజెపి శ్రేణులతో కలిసి దీన్ దయాళ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే మొదట రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్.ఆ తర్వాత భారతీయ జనసంఘ్ ద్వారా రాజకీయా రంగ ప్రవేశం చేసిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను మార్చేసారని అన్నారు.ఆర్థిక పురోగతి, అభివృద్ధి ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తికి కాదు సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికి అవసరమని పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చెప్పారన్నారు. బిజెపి పార్టీ గ్రామీణ ప్రాంతాలు, పేదలు, రైతులు, మహిళలు భాగమయ్యారని,ఎలాంటి వివక్షత లేకుండా ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలను చేరుతున్నాయంటే దీనికి ప్రధాన కారకుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు వెంకట్రామరాజు, వెంకటేశు, హరినాథ్ రెడ్డి, రాజశేఖర్



రెడ్డి, జయచంద్ర,సుబ్బయ్య స్వామి,నాగార్జున, రవికుమార్, పక్రుద్దీన్,కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పఠాన్ బాబు ఖాన్ ని పరామర్శించిన కొమెర



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 25,
పల్నాడు జిల్లా, మాచర్ల.
మాచర్ల పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న మైనారిటీ నాయకుడు ,మాచర్ల పట్టణ తెలుగు యువత అధ్యక్షులుపఠాన్‌బాబుఖాన్ ని మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు బుధవారం మైనారిటీ నాయకుడు ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఇలాంటి కార్యకర్తలకు ప్రభుత్వం సహాయం చేయాలని దుర్గారావు కోరారు.

## బాలింతలు బాలింతలు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల
రిపోర్టర్, సెప్టెంబర్ 25,
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, రేపల్లెవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన బాలింతలు తప్పనిసరిగా ప్రభుత్వంఅందించే పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కొయ్యలగూడెం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ.నయోమీరాణి పేర్కొన్నారు మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు బిడ్డ తల్లులు విధిగా ఆకుకూరలు తో పాటుగా కాంప్లిమెంటరీ ఫీడింగ్ తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో యాతం సత్యనారాయణ శ్రీలత అంగన్వాడి పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ సిలబస్ లో మార్పులు – విద్యార్థిల ట్రాకింగ్...

### ఇంటర్ విద్యాశాఖ కీలక మార్పులకు సిద్ధమైంది.. 2025 ౹ 26 విద్యా సం,, నుంచి మొత్తం పాఠ్యాంశాలను మార్చేయాలని నిర్ణయించింది..!!

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 26 జనసముద్రం న్యూస్
ఏపీలో ఇంటర్ సిలబస్ లో మార్పుల దిశగా కసరత్తు జరుగుతోంది. కొంత కాలంగా సిలబస్ మార్పు..పరీక్షా విధానం పైన చర్చ జరుగుతోంది. ఇంటర్ విద్యా విధానంలో సంస్కరణలకు బోర్డు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా కీలక నిర్ణయా అమలుకు సిద్దమవుతోంది. ఇప్పటివరకు స్టేట్ సిలబస్ పుస్తకాలు అమ ల్లో ఉండగా వాటి స్థానంలో ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ ను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

సిలబస్ మార్పు....

ఇంటర్ విద్యాశాఖ కీలక మార్పులకు సిద్ధమైంది. 2025–26 విద్యా సంవత్సరం నుంచి మొత్తం పాఠ్యాంశాలను(సిలబస్) మార్చేయాలని నిర్ణయించింది. ఇప్పటివరకు స్టేట్ సిలబస్ పుస్తకాలు అమ ల్లో ఉండగా వాటి స్థానంలో ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ ను ప్రవేశపెట్టాలని




నిర్ణయించింది. సిలబస్ ను ఎన్‌సీఈఆర్‌టీలోకి మార్చినా పరీక్షల విధానం యథాతథంగానే కొనసాగించనుంది. ఎన్‌సీఈఆర్‌టీలో గణితం ఒక్కటే సబ్జెక్టుగా ఉంటుంది. కానీ రాష్ట్రంలో ఇంటర్‌లో గణితం 2 సబ్జెక్టులుగా ఉంటుంది. దీనికోసం ఎన్‌సీఈఆర్‌టీ గణిత సిలబస్ ను రెండుగా విభజించి 1 ఏ, 1 బీ, 2 ఏ, 2 బీ లుగా అమలు చేయనుంది.

ట్రాకింగ్ విధానం....

జేఈఈ, సీయూఈటీ, క్లాట్ లాంటి పరీక్షల్లో వచ్చే ప్రశ్నలు ఎక్కువగా ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ ఆధారంగానే వస్తున్నాయని గుర్తించిన ప్రభుత్వం ఈ మేరకు మార్పులు చేయాలని నిర్ణయించింది.

ప్రభుత్వకాలేజీల్లోని విద్యార్థులను మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

లెక్చరర్లకు శిక్షణ....

విద్యార్థులకు తరచూ పరీక్షలు నిర్వహించడం, వారు ఏ స్థాయిల్లో ఉన్నారో గుర్తించి దానికి అనుగుణంగా రెమిడియల్ తరగతులు నిర్వహించడం లాంటి బోధనా విధానం ఉంది. అలాంటి విధానాన్నే ప్రభుత్వ కాలేజీల్లోనూ ప్రవేశపెట్టనున్నారు.

గతంలో జనవరి నుంచి ఈ విధానం అమలు చేసేవారు.ఇకపై దీనిని నిరంతరం అమలుచేయాలని భావిస్తున్నారు. ఏడాది నుంచి మారనున్న సిలబస్ కు అనుగుణంగా జూనియర్ లెక్చరర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. మారిన సిలబస్, కొత్త బోధనా విధానంపై వీరికి శిక్షణ ఇవ్వనున్నారు.

## గుడివాడ రూరల్ మండలం బిళ్లపాడులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,ఎన్డీఏ కూటమి నేతలు

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.25.
సమస్యలపై గ్రామస్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే....
త్వరగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ.....
తమది మంచి ప్రభుత్వమని ప్రజలందరూ ముక్తకంఠంతో చెబుతున్నారు....
ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేయడమే కాక...... ప్రజలకు మంచి చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని మంచి ప్రభుత్వమని ప్రజలందరూ ముక్తకంఠంతో ఒప్పుకుంటున్నారనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.
గుడివాడ రూరల్ మండలం బిళ్లపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం సందడి వాతావరణంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.... మరియు కూటమి పార్టీల నాయకులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.
ముందుగా గ్రామంలోని పలు ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే రాము ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సచివాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.
ఈ సందర్భంగా జరిగిన సభలో గ్రామస్తులతో సమస్యలపై ఎమ్మెల్యే రాము మాట్లాడారు.... సమస్యల పరిష్కారానికి సభలో పాల్గొన్న అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.... అనంతరం 100 రోజుల పాలనలో టిడిపి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు



సభలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.....గత ఐదేళ్లుగా మికింత ఇచ్చాం అని చెప్పడం తప్ప... ప్రజల మంచి కోసం ఏం చేశారో చెప్పలేనీ స్థితిలో గత పాలకులు ఉన్నారని....వంద రోజుల్లో ఏం చేసామో ప్రజల ముందుకు వచ్చి ధైర్యంగా చెప్పుకునే స్థితిలో తాము ఉన్నామన్నారు.ప్రజలు చరిత్రను ఎప్పుడు మర్చి పోకూడదనీ.... అవినీతి మూర?త్వపు వైకాపాకు తిరిగి అవకాశం ఇచ్చే తప్పు చెయ్యకూడదనీ ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలను గాడిలో పెట్టడమే కాకుండా.... రాష్ట్రంలోని ప్రతి గ్రామం ప్రగతి పథంలోకి వెళ్లేలా కృషి చేస్తున్నారన్నారు.
జగన్ మూర?పు పిచ్చి నిర్ణయాలతో ప్రజలందరూ బాధ పడ్డారనీ..... ప్రస్తుత చంద్రబాబు పాలన పై ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో గుడివాడలో వరదలు వస్తె ఎవ్వరూ పట్టించుకోలేదనీ...... ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మన ప్రాంతంలో చరిత్ర చూడని వరదలు వస్తే నాయకులు..అధికారులు..




.ప్రజలు అందరూ కూడా ముందుకు వచ్చి బాధిత ప్రజలకు సాయం అందించారని.... ప్రభుత్వం మారడంతో ప్రజల్లో వచ్చిన చైతన్యానికి ఇదే నిదర్శనమని ఎమ్మెల్యే రాము అన్నారు. చంద్రబాబు ఇచ్చిన ఒక్క పిలుపుతో సిఎంఆర్ఎఫ్ కు 350 కోట్ల పైకు నిధులు వచ్చాయంటే ప్రభుత్వంపై ప్రజలకు ఎంత నమ్మకం ఉందో అర్థం అవుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, తాసిల్దార్ వి. రామకోటేశ్వరరావు, ఎండిఓ ఏవి రమణ, టిడిపి నాయకులు కర్రే వెంకటగిరి, చెవురు జగన్మోహన్ రావు ,వేములపల్లి భవాని,అవ్వారు రాంపండు, మరీదువిజయేంద్ర,మురాలదుర్గయ్య,మసిముక్కుగో వర్ధన్,వంశీ, మార్కురాజు,చిరంజీవి రెడ్డి, రజినీకాంత్,చినబాబు,రంజిత్,కాళిదాసు,సుబ్బారావు ,గోపాలకృష్ణ, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 23 కోట్ల ఎనర్జీస్ నిధులతో గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.25.
రూరల్ మండలం బిల్లపాడులో కోటి రూపాయల నిధులతోనిర్మించనున్న రోడ్ల పనులకు శంకుస్థాపన.
ప్రతిఊరులోనేను పర్యటిస్తా... మన ఊరులన్నింటినీ బాగు చేసుకుందాం: ఎమ్మెల్యే రాముగుడివాడ నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామంలో పర్యటించి....
మన ఊరులన్నింటిని అభివృద్ధి చేసి ప్రగతి పథంలోకి తీసుకెళ్లే బాధ్యత నాదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రూరల్ మండలం బిల్లపాడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో కోటి రూపాయల నిధులతో నిర్మించనున్న 22 సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లోనిరహదారులు.స్మశాన వాటికల అభివృద్ధికి



23 కోట్ల ఎనర్జీఎస్ నిధులు మంజూరైనట్లు తెలియజేశారు. ఒక్క గుడివాడ మండలంలోనీ గ్రామాల్లో రూ.7.5 కోట్ల నిధులతో 117 సిసి రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. మండలంలో అభివృద్ధి పనులకు ఇవి కాక మరో రెండున్నర కోట్లు ఇతర శాఖల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు.కనీసం డ్రైనేజీ వ్యవస్థలు కూడా లేకుండా నియోజకవర్గంలో అనేక గ్రామాలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని వాటి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలను ప్రగతి పథంలో తీసుకు వెళ్లేందుకు నేను చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలనిఎమ్మెల్యేవెనిగండ్లరాము పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, తాసిల్దార్ వి. రామకోటేశ్వరరావు, ఎండిఓ ఏవి రమణ, టిడిపి నాయకులుకర్రేవెంకటగిరి,వేములపల్లిభవాని, అవ్వారురాంపండు,మరీదువిజయేంద్ర, మురాల దుర్గయ్య,మసిముక్కుగోవర్ధన్,వంశీ, మార్కురాజు, చిరంజీవి రెడ్డి, రజినీకాంత్, చినబాబు,రంజిత్, కాళిదాసు,సుబ్బారావు,గోపాలకృష్ణ, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెనగలూరు మండలంలో, ఐదో రోజున... “ఇది మంచి ప్రభుత్వం”... కార్యక్రమం..!!

**- “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి..!! “14 మంది ఆడబిడ్డకు”..!! ఒక్కొక్కరికి 5000 చొప్పున 70,000 వేల రూపాయల ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించిన ముక్కా వారి కుటుంబ సభ్యులు..!!**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 16 జనసముద్రం న్యూస్
అన్నమయ్యజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు మండలం, పెనగలూరు పట్టణంలోని 5వ రోజున ప్రజల కష్టాలు వింటూ,,వినతులు స్వీకరిస్తూ,, ప్రజల సమస్యలు పరిష్కార దిశగా సూచనలు చేస్తూ “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం లో భాగంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజలు తమ



సమస్యలు విన్నవించేందుకు వందల సంఖ్యలో వచ్చి “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమానికి తరలివచ్చారు, వారి ప్రతి సమస్యను ఓర్పు సహనంతో విని, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్న రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ శ్రీ ముక్కారూపానంద రెడ్డి ,ముక్కా సాయి వికాస్ రెడ్డి , రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ ,అనంతరం పెనగలూరు లోని పలు సమస్యలు గురించి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరిస్తాం, పెనగలూరు చెరువు కట్ట కట్టిస్తా,కోడూరు నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడే నారాయణ నెల్లూరు ఇసుక రీచ్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తాం, వికలాంగులను ఆదుకుంటాను,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం ముక్కా రూపానంద రెడ్డి ,ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు, మరియు ఆశా వర్కర్లతో చిన్నపిల్లల పోషక ఆహారాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారులు, గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ.పంట లో పేర్లు నమోదు చేయించుకోవాలి:ఏవో నిర్మలా దేవి.



జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 25
పుల్లల చెరువు.

ఈ పంట లో రైతులు తమ పేర్లను నమోదుచేయించుకోవాలని వ్యవసాయాధికారిని పి.నిర్మలాదేవి తెలిపారు. ఈ పంటలో నమోదు చేయించుకుంటే ఉచిత పంటల బీమా,ధాన్య సేకరణలో లాభాన్ని పొందవచ్చని ఆమె అన్నారు.మండలంలోని మానేపల్లి,తెల్లగట్ల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా పశువైద్యాధికారి నాగుల్ మీరా మాట్లాడుతూ,జీవాలకు డీ.వార్మింగ్ చేయించుకోవాలని,,ఈ కార్యక్రమం అక్టోబర్ 1 నుంచి ప్రారంభమవుతుందన్నారు.పీపీఆర్ వాక్సిన్ ప్రస్తుతం అందుబాటులో ఉందని అన్నారు.గడ్డి జొన్నలు కూడా రైతులకు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లచ్చిరామ్ నాయక్,విఏఏ ఆర్ కొండానాయక్,ఆర్.ఆంజనేయులు నాయక్,రైతులు పాల్గొన్నారు.

## ఎస్.కె స్పోర్ట్స్ అకాడమీ అంటే ు పథకాలకి చిరునామా..!!

### ఎస్.కె స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు, గోల్డ్ మెడల్, మరియు సిల్వర్ ను.. సాధించారు..!




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 26 జన సముద్రం న్యూస అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని, కోడూరు మండలం నందు.. "ఎస్కె స్పోర్ట్స్ అకాడమీ".. ఈనెల 25న జరిగిన కరాటే 68వ ఎస్ జి ఐ స్కూల్ నందు గేమ్స్ జరిగాయి, నారాయణ స్కూల్ నుంచి నలుగురు పాల్గొనగా వారిలో యు 14 లో నీ... విభాగంలో, బి రూప శ్రీ.. డి మదిహ, గోల్డ్ మెడలను సాధించారు.. అలాగే యు సెవెంటీన్ విభాగంలో టీ పవన్ కళ్యాణ్, గోల్డ్ మెడల్ సాధించారు, యు 14 విభాగంలో ఎస్ మోక్షత్, సిల్వర్ సాధించారు. వీరిని స్కూల్ యాజమాన్యం ఏడి రాజేష్, మరియు ఏవో రామ్మోహన్, కోచ్ షేక్ మౌలా, పిటి దిలీప్ కుమార్, అభినందించారు. మీరు సాధించే పథకాలను రైల్వే కోడూరు లోని ప్రజలు అభినందించారు..

## ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో పోషకాహార మాస ఉత్సవాలు



దొనకొండ సెప్టెంబర్ 25 జనసముద్రం: పోషకాహారమాసఉత్సవాలు సందర్భంగా ఈరోజు దొనకొండ మండలం హై స్కూల్ మరియు కేజీబీవీ స్కూల్లో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని, యాక్టివ్ సూపర్వైజర్ కె. ఆదిలక్ష్మి, ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ నైన్త్ క్లాస్ మరియు ఎయిత్ క్లాస్ బాలికలకు రక్తహీనత గురించి వివరించడం అయినది రాగి జావా, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని తెలియజేశారు ఎం ఎల్ హెచ్ పి. రూతు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత గురించి బాలికలకు తెలియజేయడం అయినది ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం డి. రామాంజనేయులు, కేజీబీవీ ప్రిన్సిపల్ మమత కేజీబీవీ సిబ్బంది మరియు అంగన్వాడి వర్కర్స్ ఎస్.కె నసీమా సుల్తానా, లీలా కుమారి, ఝాన్సీ రాణి, జయమని, నిర్మల, మరియు ఆశ వర్కర్ నాగేంద్రమ్మ, విద్యార్థినీలు పాల్గొనడం జరిగింది.

## పార్థివ దేహాలకు నివాళులర్పించిన... "అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి వారు"...!!



అన్నమయ్య జిల్లా ఇన్చార్జిన్ న్యూస్ సెప్టెంబర్ 26 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలో నీ పుల్లంపేట మండలం, రెడ్డిపల్లి పంచాయతీ అరుంధతి వాడ గ్రామ వాస్తవ్యులు గన్నేరు సుబ్బారాయుడు కుమారుడు వెంకటేశ్వర్( చంటి ).. ఓబులవారిపల్లి మండలం, ముక్క వారి పల్లి పంచాయతీ అరుంధతి వాడ వాస్తవ్యులు చిట్వేలి చిన్నయ్య కుమారుడు శివరాం ద్విచక్ర వాహనంపై వారి స్వగ్రామం కు వస్తుండగా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయ్యి వారి ఇద్దరు మరణించగా వారి పార్థవదేహానికి పూలమాలవేసి వారికి ఘన నివాళి అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన.. రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి "అన్నపూర్ణాదేవి" ముక్కా వరలక్ష్మి వారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఎన్ డి ఏ ఓటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 17వ వార్డు లో జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 25, పల్నాడు జిల్లా,మాచర్ల.

బుధవారం మాచర్ల పట్టణంలోని 17వ వార్డులో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం గురించి ప్రతి ఇంటికి వెళ్లి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, పథకాల గురించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సూరే యల్లమంద , చీదెళ్ల ఆంజనేయులు , దారివేముల జయరామ కృష్ణ , ఉడత సత్యం మరియు వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మృతి ని కుటుంబానికి ఆర్థిక సహాయం "లక్ష రూపాయలు" చెక్కు ను అందచేసిన జాయింట్ కలెక్టర్



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25
( పామిడి )

అనంతపురం జిల్లా పామిడి పట్టణం లో ఉన్నటువంటి వ్యక్తి సూర్యనారాయణ మంగళవారం మృతి చెందాడు.

మృతి గురించి కుటుంబ సభ్యులు లతో అడిగి తెలుసుకొని జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, వారిని పరామర్శించారు. మృతి ని కుటుంబానికి, ఆర్థిక సహాయన్ని పామిడి తహసీల్దార్ కార్యాలయం నందు జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ లక్ష రూపాయలు చెక్కును మృతి చెందిన వ్యక్తి కుమ్మర సూర్యనారాయణ భార్య అయినా కుమ్మర ఈశ్వరమ్మ లక్ష రూపాయలు చెక్కు ను అందజేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్, మాట్లాడుతూ తమ

భూమికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం, విషయం లో తమకు తగు న్యాయం చేస్తామని, మృతుని కుటుంబ సభ్యులకు, తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఆర్డీఓవసంత్ బాబు , తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, మరియు రెవిన్యూ కార్యాలయం సిబ్బంది హాజరయ్యారు.

## నూర్ భాషా సంఘీయుల అభ్యున్నతికి టిడిపి కట్టుబడి ఉంది





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల.

నూర్ భాషా సంఘీయుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని మాచల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం నూర్ భాషా సంఘీయులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించడంతో నూర్ భాషా సంఘీలు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా నూర్ భాషా సంఘీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఇచ్చిన హామీలలో భాగంగా నూర్ భాషా సంఘీయుల అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు అడుగులు వేసిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలకు అనుగుణంగా అనుగుణంగా పనిచేస్తుందన్నారు. వంద రోజులు పూర్తి చేసుకున్న ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ప్రజల ద్వారా మంచి ప్రభుత్వంగా మన్ననలు పొందుతూ ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే తమ ప్రభుత్వం ప్రణాళిక అబద్ధం గా అడుగులు ముందుకు వేస్తూ ఉందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## కొత్తపల్లి 1,కామరాజుపేట2 గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




గోకవరం.జనసముద్రంన్యూస్
సెప్టెంబర్ 25:

రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు వ్యవసాయ పద్ధతులపైపొలం పిలుస్తుంది కార్యక్రమాలు మొదలైనది. గోకవరం మండలంలోని ప్రతి రెండేసి గ్రామములో చొప్పున రైతులకు, వ్యవసాయ శాఖ అధికారులు పి రాజరాజేశ్వరి పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలో కొత్త పల్లి 1, కామరాజుపేట 2,గ్రామాలలో బుధవారం పోలం పిలుస్తుంది అవగాహన కార్యక్రమాలునిర్వహించారు.కొత్తపల్లిలో వైస్ సర్పంచ్ కాటం రాజు మరియు కామ రాజుపేట 2 గ్రామం లో సర్పంచ్ అడపా వెంకట్రావు అధ్యక్షత న పొలం పిలుస్తోంది కార్య క్రమం జరిగింది. మండల వ్యవసాయ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ, వ్యవసాయం వ్యవసాయం పంట తక్కువ ఖర్చుతో పంట ఎక్కువ దిగుబడులు ఇచ్చేలా సూచనలు ఇస్తూ, ప్రస్తుతం వాతావరణ మార్పులు వల్ల, వర్షాల వల్ల వచ్చిన వరి ఆకు ఎండు తెగులు సోకినా పంటకు నివారణ చర్యలు యాజమాన్యం పద్ధతులపై వివరించారు.రైతులకు ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన కల్పించడం జరిగింది. పురుగు మందుల పిచికారి లలో డ్రోన్ పరికరం పద్ధతులపై పిచికారి ఎలా చేయాలో వివరించారు.నాణ్యమైన ఎరువులు ఎలా వినియోగించు కోవాలో, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు.అనంతరం రైతులు స్ప్రేయర్స్, టార్ప్ లిన్ సబ్సిడీ మీద ఇప్పించాల్సింది గా కోరారు.ఉద్యాన వన అధికారి మాట్లాడుతూ,ఆయిల్ పామ్ పంట లో మొక్కలు 100% రాయితీ మీద ఇస్తున్నట్టు మరియు 4 సంవత్సరాలు కు ఎరువులు సబ్సిడీ పై ఇస్తున్నామని తెలియచేశారు. రైతులు, వ్యవసాయ సహాయకులు, ఉద్యాన వన సహాయకులు,సర్పంచ్, ఎంపీటీసీ, కూటమి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమం




జనసముద్రం న్యూస్
దొనకొండ ప్రతినిధి
స్థానిక దొనకొండ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో 2005 సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దొనకొండ మండల పరిధిలోని మండల స్థాయి అధికారులు వారి సిబ్బంది గ్రామస్థాయి అధికారుల కు ప్రజలకు. రైతులకు ప్రజా ప్రతినిధులకు అందరికీ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం 2005 ముఖ్య ఉద్దేశం. ఉపయోగాలు లక్ష్యాలు. ప్రతి ఒక్కరూ ఈ చట్టం ద్వారా తమ కావలసిన సమాచారాన్ని పొందాలని తెలియజేశారు తాసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ.,11/052005 న పార్లమెంట్లో ఆమోదం పొందింది 15/06/2005 న రాష్ట్రపతి ఆమోదించారు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం కు మాత్రం ఈ చట్టం 20/03/2009 నుంచి అమల్లోకి వచ్చింది ఏ సమాచారాన్ని అయినా ఈ చట్టం కింద పొందగలిగే హక్కు ఉంటుంది. ఉదాహరణకు పనులను పత్రాలను తనిఖీ చేసే హక్కు రికార్డులో ఉన్న సమాచారాన్ని ఎత్తి రాసుకోవడం మరి ఏదైనా ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న సమాచారాన్ని పొందడం అని ఎమ్మార్వో తెలియజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్ .మండల హౌసింగ్ ఏఈ . ఏపీవో దేవయ్య . వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ. మరియు గ్రామ రెవెన్యూ అధికారులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 25

రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....

రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

గత ప్రభుత్వంలో పేదల భూములన్ని కొంతమంది బడా నాయకులు ఆక్రమించుకున్నారని అవన్నీ తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంచిపెట్టడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె రాయచోటి రాజంపేట నియోజక వర్గాలలో భూ ఆక్రమణలు ఎక్కువగా జరిగాయని వీటిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఎవరు కూడా భూ సమస్యలతో బాధపడకూడదని భూ బాధితుల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

## 22వ వార్డు లో ఘనంగా జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 25,
పల్నాడు జిల్లా, మాచర్ల.

అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో "ఇది మంచి ప్రభుత్వం" అనిపించుకుంది కూటమి సర్కారు.

దిగ్విజయంగా 100 రోజులు ప్రజా పరిపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచనల మేరకు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం మాచర్ల పట్టణంలోని 22వ వార్డులో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్, 92వ బూత్ ఇంచార్జ్ తమ్మిశెట్టి ఏడుకొండలు, వార్డు సచివాలయ సిబ్బంది, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన సీ ఐ ను కలిసిన పామిడి వై ఎస్ ఆర్ సీపీ నాయకులు



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25 ( పామిడి )

అనంతపురం జిల్లా, పామిడి పట్టణ పోలీస్ స్టేషన్ కు నూతన సీఐ గా వచ్చినటువంటి సీఐ యుగంధర్ ని శాలువా, పూలమాలతో సత్కరించి, వైఎస్ఆర్ సిపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు.

ఈ కార్యక్రమం లో పామిడి వైఎస్ఆర్సిపి, కార్యకర్తలు మరియు నాయకులు, పామిడి సూరి, మీసాల రామచంద్ర, గొర్ల సుంకన్న, మాజీ డీలర్ రమణ, చిన్న రంగనాయకులు, బోయ బాబు, శీన వైఎస్ఆర్సిపి, కార్యకర్తలు, నాయకులు పాల్గొని సిఐ అభినందనలు తెలిపారు.

## రేపు జరగ బోవు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మండల కూటమి నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు మండల యువ నాయకులు యనమల మదనమోహన్ పిలుపు...



లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గర్ సెప్టెంబర్ 25 రాష్ట్రంలోతెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వం సిఎం.చంద్ర బాబు నాయుడు ఆదేశాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం ఈడిగ పల్లె గ్రామంలో గురువారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లాస్థాయి అధికారులు తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరుగుతుందనీ టిడిపి మండల యువనయకుడు యనమల మదన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజల యొక్క సమస్యలు మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను అప్పటికప్పుడే అధికారులతో చర్చించి తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందన్నారు.

కావున కూటమి మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలుపాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యనమల మదన్ మోహన్ కోరారు

## పండ్ల వర్తక సంఘు సభ్యునికి రెండు లక్షల పీ ఎం జ్ జ్ బి వై చెక్కు అందించిన.... సంఘ




జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.25. పండ్ల వర్తక సంఘ సభ్యునికి రెండు లక్షల పీ ఎం జ్ జ్ బి వై చెక్కు అందించిన.... సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం, సీనియర్ మాజీ కౌన్సిలర్ నేరుసు చింతయ్య... పోస్టల్ శాఖ అధికారులులి

గుడివాడ పండ్ల వర్తక సంఘం సభ్యుడు నైనాల సాయి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన చెక్కును గుడివాడ పోస్టల్ శాఖ అధికారులతో కలిసి గుడివాడ పండ్లవర్తక సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం, సీనియర్ మాజీ కౌన్సిలర్ నెరసు చింతయ్య అందజేశారు.

ఈ సందర్భంగా చింతయ్య మాట్లాడుతూ పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడిగా ఎంతో ముందు చూపుతో చిరు వ్యాపారులకు తన సొంత ఖర్చులతో బలరామ్ పీ ఎం జ్ జ్ బి వై పాలసీలు చేయించడం మంచి కార్యక్రమం అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా గుడివాడలో బలరాం చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని చింతయ్య కొనియాడారు.

కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రయోజనాలను మా పండ్ల వర్తక సభ్యులకు చెరువ అయ్యేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా బలరాం అన్నారు. అసంఘటిత కార్మికులు ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా బలరాం సూచించారు.

ఈ కార్యక్రమంలో పండ్ల వర్తక సంఘ నాయకులు పెద్ది కిషోర్, పెద్ది రమణ,తపాల శాఖ సూపర్డెంట్ చల్లా అప్పారావు, ఐ పి పి బి మేనేజర్ గణేష్, పోస్ట్మాస్టర్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోనగాని వారి అన్నదానం






రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 25. ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారి పల్లి మండలం, ముక్క వారి పల్లి క్రాస్ రోడ్డు నుండి 2.5 కిలోమీటర్ల దూరంలో అప్పారావు సర్కిల్, కాశీనగరం నందు ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమంలో అన్నమయ్య జిల్లా, చిట్వేల్ మండలం, సిద్దారెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు పోనగాని రాములమ్మ శ్రీవారు కీర్తిశేషులు యానాదయ్య ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి పెద్ద కుమార్తె నూకరాజు ఈశ్వరమ్మ వీరయ్య దంపతులు, మనవళ్లు నూకరాజు సందీప్ యాదవ్, నూకరాజు నాగార్జున యాదవ్ రెండవ కుమార్తె దిగువపట్ల ఈశ్వరమ్మ నాగేశ్వరరావు దంపతులు, మనవళ్లు దిగువపట్ల శివకుమార్ యాదవ్, దిగువపట్ల సుశాంత్ యాదవ్, మూడవ కుమార్తె బత్తల సావిత్రి సుధాకర్ దంపతులు మనవరాలు బత్తల నాగేశ్వరి, మనవడు బత్తల శివకాశి యాదవ్ వీరందరూ కలిసి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమును సందర్శించి చిన్నారులకు, దివ్యాంగులకు, వృద్ధులకు, బాల బాలికలకు వివిధ రకాల వంటలతో కారా, స్వీట్లు, పండ్లు మొదలైన ప్రత్యేకమైన, ఖరీదైన, అనేక రకాల వంటలతో గొప్ప అన్నదానం జరిపించారు. జీవనజ్యోతి ఆనంద నిలయంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పోనగాని రాములమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇలాగే ఎవరైనా శుభకార్యాలు మరియు ఏ ఇతర కార్యములను కుల మతాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా జరిపించాలి అనుకుంటే క్రింది ఫోన్ నెంబర్లను ఒక వారం ముందుగా సంప్రదించవలెను. 9703105755, 9030068619, 9014184279, 7382868619.

## శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం లో జరిగిన శుద్ధి సంప్రోక్షణ & పూజా కార్యక్రమంపాల్గొన్న జనసేన నాయకులు, కార్యకర్తలు







జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 25,
పల్నాడు జిల్లా, మాచర్ల.
తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన లడ్డు లో జంతువులకొవ్వుపదార్ధాలుకలపటం లాంటి అవకతవకల కు నిరసనగా, జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ఆదేశాల మేరకు బుధవారం మాచర్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుద్ధి సంప్రోక్షణమరియుపూజాకార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజలకు సత్వర సేవలు అందించడంలో రాష్ట్ర వ్యాప్తంగా మహబూబాబాద్ రూరల్ పోలీసులు స్టేషన్ కు తొమ్మిదవ స్థానం

**- తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి చేతులమిదిగా అవార్డు అందుకున్న మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ దీపిక**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25
ఏదైనా సమస్యలతో పోలీస్ స్టేషన్ లకు వచ్చిన బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను విని చట్టపరిధిలో పరిస్కారించడం, వారికి పోలీస్ ఎల్లప్పుడూ ఉంటుందని నమ్మకం కలిగేలా చేయడం వలన ప్రజల ఆన్లైన్ ఫీడ్ బ్యాక్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించడం లో 10 పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ తొమ్మిదవ స్థానం స్థానం పొందడం జరిగింది.
ఈరోజు డీజీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి చేతులమీదుగా రూరల్ ఎస్.ఐ దీపిక అవార్డు అందుకోవడం జరిగింది.
సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్అభినందనలు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## బిజెపి పార్టీ సంఘ సంస్కరణ పండిత్ దీన్ దయాల్ కార్యాలయంలోజన్మదిన వేడుకలు.





జనసముద్రం జిల్లా ప్రతినిధి:
భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త పండిట్ దీన్ దయాల్ గారి జన్మదినం జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది సంఘ సంస్కర్త, సంఘ కార్యకర్త అయినటువంటి పండిట్ దీన్ దయాల్ జన సంఘ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ గారితో కలిసి జన సంఘ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతూ పార్టీ విస్తరించరని, ఏకత్వ మానవతావాది అయినటువంటి దీన్ దయాల్ పాంచ జన్య పత్రికను నిర్వహించి ప్రజలను స్వాతంత్ర్య సమరంలో ఉత్తేజ పరిచారని క్రమశిక్షణకు మారుపేరు అయినటువంటి పండిట్ దీన్ దయాల్ గారిని ఆదర్శంగా తీసుకొని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో మెలిగి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

## అన్నమయ్య జిల్లాలో ప్రకృతి వ్యవసాయ విధానాలు అద్భుతం

**- "ఏపీసీఎన్ఎఫ్" సమన్వయంతో పని చేసేందుకు కృషి చేస్తాం**
**- మాలి దేశ వ్యవసాయ మంత్రిత్వ శాఖ జాతీయ డైరెక్టర్ కార్యాలయ మేనేజర్ హసన్ టోలో**





వాయల్పాడు, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,25 రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ "ఏపీసీఎన్ఎఫ్" (ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) ద్వారా అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు అద్భుతం అని మాలి దేశ వ్యవసాయ మంత్రిత్వ శాఖ జాతీయ డైరెక్టర్ కార్యాలయ మేనేజర్ హసన్ టోలో పేర్కొన్నారు.
ఏపీసీఎన్ఎఫ్" ద్వారా అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల పరిశీలనలో భాగంగా బుధవారం రం అన్నమయ్య జిల్లా, వాయల్పాడు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో మాలి దేశబృందం పర్యటించింది.
ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ అవలంబిస్తున్న విధానాలు అద్భుతంగా ఉన్నాయని, "ఏపీసీఎన్ఎఫ్"సమన్వయంతోకలిసిపని చేయటానికి మాలి దేశ మంత్రిత్వ శాఖతో మంతనాలు జరుపుతామని అయన తెలిపారు .ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో ప్రకృతి వ్యవసాయం గురించి ఎన్నోవిషయాలు నేర్చుకున్నామని అయన తెలిపారు.

## ప్రజల మేలుకోసమే వైద్య శిబిరాలు



జన్నారం రిపోర్టర్
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కిష్టాపూర్ సబ్స్ సెంటర్ పరిధిలో ఉన్న గోండు గుడా, లక్ష్యం పూర్ తండాలలో జన్నారం ప్రభుత్వ వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపించేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, జన్నారం ప్రభుత్వ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏంఇఓ రామచంద్రయ్య ని సన్మానించిన చౌడాపూర్ మండల్ నాయకులు




జనసముద్రం న్యూస్
చౌడాపూర్ మండలం సెప్టెంబర్ : 25
చౌడాపూర్ మండలానికి నూతనంగా ఎం.ఇ.ఓగా నియమితులైన రాంచంద్రయ్య ని చౌడాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో ఇటువంటి సమస్యలను పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కులకచర్ల మండల మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కొత్త ఉమాపతి రెడ్డి, చౌడాపూర్ మండల ఉపాధ్యక్షుడు నర్సింహా నాయక్,మక్త వెంకటాపూర్ వెంకట్, కాంగ్రేస్ పార్టీ గ్రామ కమిటీ ఉపధ్యక్షులు ఎరుకలి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.వెంకటేష్,తొంబ చిన్నయ్య,బొౖర రమేష్,సన్యాసి కృష్ణయ్య,మణికంఠ,సైదుపల్లి అంజి,నర్సింహా,శ్రీను,గూడెం సాయిలు,గోపాల్,అంగన్వాడీ టీచర్ కల్పనా,చెన్నమ్మ, అస్మాద్ బీ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంభ సభ్యులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క, బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఖానాపూర్ నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 25
ఖానాపూర్ నియోజకవర్గంలోని అదిలాబాద్ జిల్లా చాందా(టి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెరక అశోక్ వ్యవసాయ పనులు చేస్తూ ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంభ సభ్యులను పరామర్శించి తన ప్రఘాడ సానుభూతి తెలిపారు.అశోక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కాంగ్రెస్ పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయిందని,తన కోసం పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేశారని సుగుణక్క గుర్తు చేసుకున్నారు.అశోక్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని పేర్కొన్నారు.మాజీ సర్పంచ్ ఆడేల్లు,ఉప సర్పంచ్ లంక సుదర్శన్,రొడ్డ ఆశన్న,కత్తూరి శ్రీనివాస్, డా. మారుతి, కమ్మరి సత్యనారాయణ, చిందం రవి, మావల మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ముదిరాజ్ నాయుల ఆద్వర్యంలో పాలభిషేకం




చొప్పదండి(జనసముద్రం న్యూస్):
రామడుగు మండలము గోపాలరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్ కుతగినఅవకాశంకల్పించినందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలుతెలుపుతూ.చొప్పదండి ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నూనె శేఖర్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు చీకట్ల గంగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యమన్నకు పాలాభిషేకం చేయడం జరిగింది ఇందులో ముదిరాజ్ యూత్ సభ్యులు ముదిరాజు నాయకులు పాల్గొనడం జరిగింది

## జన్నారం గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన : ఎమ్మార్వో, ఎంపీడీవో




జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్
సెప్టెంబర్ 25
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం గిజనాశ్రమ పాఠశాలలో వండిన భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకొని మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.
ఈ కార్యక్రమంలో జన్నారం మండల ఎంపీఓ, ఈవో రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి పుష్పాలంకరణ అర్చన




జనసముద్రం జిల్లా ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరి దేవాలయంలో బుధవారం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన సేవ చేయడం జరిగింది. తద్విష్ణోహైూ పరమంపదం,సదా పశ్యంతి సూరయః.
అని వేదం చెప్పినట్లుగా శ్రీ స్వామివారి పాదాలను బ్రహ్మదేవులవారు ఒక వంద ఎనిమిది బంగారు పుష్పాలతో అర్చించినట్లు ఆలయ అర్చక స్వాములు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు108 బంగారు అష్టదళపద్మ పుష్పాలతో విశేషంగా ఆరాధన చేయడం జరిగింది.

## అటవీ ఆంక్షలతో అభివృద్ధికి నోచుకోని జన్నారం



జన్నారం రిపోర్టర్
జనసముద్రం న్యూస్
సెప్టెంబర్ 25
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ అభయారణ్య ఆంక్షలతో జన్నారం మండలం అభివృద్ధికి నోచుకోవటం లేదు. అభయంగానికి జన్నారం ప్రధాన కేంద్రంగా ఉంది. దీంతో అటవీ పరిరక్షణ కోసం ప్రభుత్వం, ప్రభుత్వం, అధికారులు కఠినమైన ఆంక్షలుఅమలు చేస్తున్నారు. దీంతో భారీ వాహనాలు రాకపోకలు లేకపోవడంతో వస్తువు రవాణాకు ఇబ్బంది ఏర్పడుతుంది.అలాగే ఉపాధి అవకాశాలు కూడా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. అందువలన అటవీ ఆంక్షలను ఎత్తివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్:
గంగాధర పట్టణ కేంద్రంలోని ప్రజాకార్యాలయం లో బుధవారం రోజున గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందగా వారికి అయినటువంటి ఖర్చులకు సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 30మంది లబ్దిదారులకు రూ.7,49,500/- (ఏడులక్షల నలబై తొమ్మిది వేల ఐదు వందలు) విలువగల సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరించాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు పురుమల్ల మనోహర్, కురిక్యాల ప్యాక్స్ చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పెళ్లికి పెద్దలు ఒప్పుకోలేదని పురుగుల మందు తాగిన ప్రేమ జంట యువకుడి మృతి



ఖానాపూర్ నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 25
ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూరు మండలం రాంజీగూడ కు చెందిన ఆత్రం హనుమంతునార్నూరు మండలానికి చెందిన ఒక యువతి కలసి కొన్ని రోజులుగా ప్రేమించుకుంటున్నారు వారి పెళ్లికి పెద్దలు ఒప్పుకోరేమో అని వారు మనస్థాపానికి చెంది సోమవారం పురుగుల మందు తాగేశారు. హనుమంతు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా పొలంలో స్పృహ తప్పిపోయి పడి ఉన్న వారిని ఆసుపత్రికి తీసుకెళ్లగా హనుమంతు మృతి చెందాడని తెలిసింది యువతిని మెరుగైన చికిత్స కోసం అదిలాబాద్ రిమ్స్ హాస్పటల్ తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో స్కౌట్ విద్యార్థులకు తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు.

జనసముద్రంన్యూస్ 25 సెప్టెంబర్
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు తేదీ: 20 సెప్టెంబర్ 2024 నుండి 25 సెప్టెంబర్ 2024 వరకు ఆరు రోజులు కొత్తపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకుంటలో ఘనంగా నిర్వహించబడింది.
ఈ క్యాంపులో కరీంనగర్ మరియు ఖమ్మం జిల్లాలోని 8 పాఠశాలల నుండి 53 మంది విద్యార్థులు మరియు ఆరుగురు ఎస్కార్ట్ టీచర్లు పాల్గొన్నారు.
ఈ క్యాంపులో మొదటి మూడు రోజులు విద్యార్థులకు ప్రవేశ్ ప్రథమ సోపాన్, ద్వితీయ సోపాన్, తృతీయ సోపాన్ లకు సంబంధించిన పయనీరింగ్, ప్రథమ చికిత్స, ఎస్టిమేషన్, మ్యాపింగ్, టెంట్ పిచ్చింగ్, మార్చ్ పాస్ట్, కుకింగ్ మొదలైన అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. తరువాత మూడు రోజులలో పై అంశాలపై టెస్టింగ్ నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందించడం జరిగింది.







ఈ క్యాంపు నిర్వహణలో గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశం లైటింగ్ సౌకర్యం కల్పించారు. చింతకుంట రైతు సంఘం అధ్యక్షులు న్యాలమడుగు శంకరయ్య విద్యార్థులకుఒకరోజు భోజన సౌకర్యం కల్పించారు.
శ్రీకృష్ణ చైతన్య అమ్మ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీమతి కడప పద్మిని మేడం ఒకరోజు అల్పాహారం అందించారు. ముగింపు సమావేశంలో న్యాలమడుగు శంకరయ్య, శ్రీమతి కడప పద్మిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి టి. శోభారాణిముఖ్యఅతిధులుపాల్గొనివారిఅమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు అందించారు.
ఈ క్యాంపు లీడర్ గా అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ (స్కౌట్) అయిన సామల వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ క్యాంపు జిల్లా కార్యదర్శి కంకణాల రాం రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ క్యాంపులో శిక్షకులు జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ అడిగొప్పుల సదయ్య, జిల్లా కోశాధికారి శ్రావణ్ కుమార్, జిల్లా హెడ్ క్వార్టర్స్ కమిషనర్ గణేష్ సింగ్ తాకుర్, పరీక్షకులు వెంకటస్వామి, శక్తి కుమార్ పోద్దార్, ఎస్కార్ట్ టీచర్లు బి.శ్రీను నాయక్, వాసుదేవరావు పాల్గొన్నారు.

# దీన్ దయాల్ జీ ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

జనసముద్రం న్యూస్ జమ్మికుంట
బిజెపి ఆవిర్భావ పూర్తి దాత పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చాడు. బుధవారం రోజు దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలో వారి చిత్రపటానికి పూలమాలవేసిఘనంగా స్మరించుకోవడం జరిగింది. అనంతరం పట్టణంలోని 39 బూత్ లల్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు. జనసంఘ్ ఏర్పాటు లో దీన్ దయాల్ పాత్ర కీలకమని గుర్తు చేశారు. అసమానతలు లేని, అభివృద్ధి చెందిన దేశంగా బిజెపిఉండాలనిఆకాంక్షించేవాడని,వారిఆలోచనలకు





అనుగుణంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని బిజెపి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ ,జిల్లా కార్యదర్శి చెన్న మాధవని నరసింహ రాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ,పల్లపు రవి ,మోతే స్వామి, అప్పం మధు ,యాదవ్ ఇట్టికల, స్వరూప, ఎదలపురం అశోక్, తూడి రవిచంద్ర రెడ్డి ,మోడెం రాజు, బూరుగుపల్లి రామ్ ,గర్రెపల్లి నిరుప, రాణి ,రాచపల్లి ప్రశాంత్, ముకుందం, సుధాకర్, అప్పల రవీందర్, ఉడుగుల మహేందర్, శివర్తి ప్రవీణ్ పోలు, అన్నమయ్య కేశ సరూప, శివర్తి అఖిల్, మోతే అర్జున్, విలాసాగర్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# వరి, ప్రత్తి పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి.

## ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.కోట శివకృష్ణ

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:సెప్టెంబర్ 25:
ప్రత్తి,వరి పంటలలో సమయానుసారంగా సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి అని బెల్లంపల్లి కృషీ విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి, వ్యవసాయ శాఖ, లక్షెట్టిపేట, మంచిర్యాల వారి ఆధ్వర్యంలో లక్షెట్టిపేట మండల పరిధిలోని ఇటిక్యాల, జెండా వెంకటాపూర్ గ్రామాలలో ప్రత్తి, వరి పంటలలో క్షేత్ర పర్యటన నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ మాట్లాడుతూ..... పిందె రాలటం, రసం పీల్చే పురుగులను గుర్తించడం జరిగిందని, అంతేగాక గులాబీ రంగు పురుగు, కాయకుళ్లు తెగులు వంటి సమస్యలుప్రబలే అవకాశం ఉందని తెలియచేశారు. అధిక తేమ, బెట్ట వంటి ప్రతికూల పరిస్థితులలో పూత, పిందె రాలటం గమనించినప్పుడు 5 లీటర్ల నీటికి 1 మి.లి. ప్లానోఫిక్స్ కలిపి 10 – 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు.
రసం పీల్చే పురుగుల నివారణకు లీటరు నీటికి 0.3 గ్రా. ల ఫ్లోనికామిడ్ ని అలాగే తామర పురుగులు



గమనించినట్లైతే ఫిప్రోనిల్ ని లీటరు నీటికి 2 మీ.లి. ల చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. గులాబీ రంగు పురుగు నివారణకు లీటరు నీటికి 2 మి.లీ.ల ప్రొఫెనోఫాస్ లేదా 1.5 గ్రా. ల థయోడికార్బ్ లేదా 0.5 గ్రా.ల ఎమామెక్టిన్ బెంజోయేట్ అనే రసాయనిక పురుగు మందులు పిచికారీ చేసుకోవాలని సూచించారు. పురుగు ఉధృతిని గమనించడానికి ఎకరానికి 4–8 చొప్పున లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకుని ఆర్థిక నష్ట పరిమితి స్థాయిని గమనించుకుంటూ సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.
బాహ్య కాయ కుళ్లు తెగులు నివారణకు
లీటరు నీటికి 1 మి.లి.ల క్రేసాక్సిం మిథైల్ లేదా 1 మి.లి.ల ప్రాపికొనజోల్ లేదా 2 గ్రా.ల ప్రొపినెబ్ లేదా 2 గ్రా.ల మెటిరమ్ ం పైరాక్లోస్ట్రోబిన్ అనే శిలీంధ్ర నాశనిలు పిచికారి చేసుకోవాలని సూచించారు.అంతర్గత కాయ కుళ్లు తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ ం ప్లాంటమైసిన్ 0.1 గ్రా. ల చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు.
ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో సుడిదోమ ఉనికిని గుర్తించడం జరిగిందని దీని నివారణకు ఆరుతడి పద్ధతిలో నీరు పెట్టడం, యూరియా వాడకం తగ్గించడం, పాయలు ఏర్పాటు చేసుకుని లీటరు నీటికి 0.4 గ్రా. డైనోటెఫ్యూరాన్ లేదా 0.6 గ్రా. పైమెట్రోజిన్ ని కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రత్తి పంటను సాగు చేస్తున్న రైతులతో చర్చించి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోషక యాజమాన్యం పైన చీడ పీడల యాజమాన్యం పైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ క్షేత్ర పర్యటనలో మంచిర్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు సురేఖ, కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి శాస్త్రవేత్తలు డా. తిరుపతి, నాగరాజు, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్,వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్, గోవర్ధన్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ నూతన ఎంఈఓగా పుల్లయ్య




బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా
జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 25:-
మండల విద్యాశాఖ అధికారిగా పుల్లయ్యను ఉన్నతాధికారులు నియమించారు. బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓగా పుల్లయ్య బాధ్యతలు స్వీకరించారు. మండల పరిధిలో నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. పలువురు ఉపాధ్యాయులు నూతన ఎంఈఓను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడిని పలకరించిన జన్నారం తాసిల్దార్

## ఖానాపూర్ నియోజకవర్గం

( జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 25 ఖానాపూర్ నియోజకవర్గం లోని మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం చెందిన పాత్రికేయుడు చిలువేరి నరసయ్య ఇటీవల జగిత్యాల జిల్లా హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేసుకోవడం జరిగింది. బుధవారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి కన్ను ఆపరేషన్



చేసుకున్నపాత్రికేయనిపలకరించారు. అనంతరం కన్ను ఆపరేషన్ చేసుకున్న పాత్రికేయునికి కొబ్బరి బోండాలు బ్రెడ్ పండ్లు తాసిల్దార్ అందజేయడం జరిగింది. జన్నారం పత్రికేయులు తొందరగా కోలుకోవాలని తాసిల్దార్ తగు జాగ్రత్తలు తెలిపారు. జగిత్యాల్ ఆస్పత్రికి చెందిన వైద్యులు చెప్పిన విధంగా మండల తహసిల్దార్ తెలియజేసిన విదంగా ఆరోగ్యాన్ని కాపాడుకొని తొందరగా కోలుకోవాలని అన్నారు

# శుక్రవారం నాడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో...

**- రైతాంగానికి సాగునీరు కోసం గుమ్లాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం**
**- ప్రజలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి**
**- ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు**



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండినియోజకవర్గంలోని వరదకాలువ ఎస్ఆర్ఎస్పీ కెనాల్మధ్యనగలనాన్కమాండ్ఏరియాకు వరదకాలువకు తూములు ఏర్పాటు చేసి ఇక్కడి రైతాంగానికి సాగునీరు అందించేందుకు శుక్రవారం ఉదయం 9 గం.లకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గుమ్లాపూర్ గ్రామంలో పనులు ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపరిధిలోకివచ్చేరైతాంగంతో పాటు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సైబర్ నేరాలు డ్రగ్స్ మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు చొప్పదండి ఎస్ఐ అనూష విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు డ్రగ్స్ మీద అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది ఇందులో భాగంగా సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో నేరాలు చేస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని డ్రగ్స్ అలవాట్ల దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శరత్ రెడ్డి పోలీసు సిబ్బంది కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# అస్వస్థతో ఉన్న వారిని పరామర్శించిన మాజీ జిల్లాపరిషత్ చైర్మన్

బోనకల్లు, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 25:
మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చెల్ది ప్రసాద్ కుమారుడు అస్వస్థతో ఉండడంతో వారిని బోనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు బానోతు కొండ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కలసి పరామర్శించినరు.
ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి

## ఐ టి డి ఓ పిఓ ఖుష్బూ గుప్తా



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25
ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూరులో ప్రభుత్వ ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థులు వివిధ విభాగాల్లో పతాకాలు గెలుచుకున్నారు ఈ సందర్భంగా బుధవారం రోజున ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా విద్యార్థులను అభినందించారు విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో ఉండాలని వారికి కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని వారు ఉన్నారు

# చలో హైదరాబాద్ మహాధర్నా ను విజయవంతం చేయాలి

## -టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల రాజావేణు

జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:సెప్టెంబర్ 25:గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28వ తేది న చలో హైదరాబాద్ మహాధర్నా విజయవంతం చేయాలి అని టీఎస్ యుటీఎఫ్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల రాజావేణు పిలుపు నిచ్చారు. బుధవారం పట్టణం లోని టీజీఎస్డబ్లయు,టీజీ ఎమ్ జేపీఆర్ఎస్ టీ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన గుర్రాల రాజావేణు మాట్లాడుతూ.....
010 పద్దు కింద, ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు చెల్లించాలన్నారు. ఆశాస్త్రియమైన కాలానిర్ణయ పట్టికను సవరించాలన్నారు. వార్డెన్ లను, కేర్ టేకర్ లను నియమించాలన్నారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు లు ఇవ్వాలన్నారు. విద్యార్థులకు సరిపడ వసతులు కల్పించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలిన్నారు.మెస్చార్జీలు పెంచలన్నారు.
ఉపాధ్యాయులకు బోధనేతర పనులు చెప్పకూడదన్నారు. స్వంత భవనాలు, ఉపాధ్యాయులకు క్వార్టర్స్




నిర్మించాలన్నారు. అన్ని గురుకులాలను కామన్ డైరెక్ట్ పరిధిలోకి తీసుకు రావాలన్నారు. పారిటీ స్కేల్స్ మంజూరు చేయాలన్నారు. ప్రిన్సిపల్స్ కు, జూనియర్ లెక్చరర్ లకు గజిటెడ్ హోదా కల్పించాలన్నారు.పార్ట్ టైమ్, కాంట్రాక్టు ఉపాధ్యాయులకు మినిమం పే స్కేల్ ఇవ్వాలన్నారు.ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు జి. నర్సయ్య, జిల్లా కార్యదర్శి కె. చంద్రమౌళి, మండల అధ్యక్షులు బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 68 వ ఎస్ జి ఎఫ్ డివిజన్ స్థాయి క్రీడ పోటీలు ప్రారంభోత్సవం

సెప్టెంబర్ 25 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు న 68వ దేవరకొండ ఎస్,జి,ఎఫ్ 10 మండలాల కబడ్డీ ఖోఖో వాలీబాల్ అండర్ 15 ,అండర్ 17 బాల బాలికల క్రీడా పోటీలను బుధవారం రోజు ఎంఈఓ అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ క్రీడ పోటీలలో పాల్గొనడం వలన స్నేహభావం పెంపొందుతుందని ఎంఈఓ అంజయ్య అన్నారు. క్రీడలు ఆరోగ్యానికి దోహదం చేస్తాయని అన్నారు. అంతేగాకుండా



క్రీడాకారులు సమానత్వంతో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలన్నారు. ఓటమి విజయానికి తొలిమెట్టు అని అన్నారు ప్రతిభకు పేదరికం అడ్డు కాదని కృషి పట్టుదల ఉంటే యువత ఉన్నత శిఖరాలను చేరవచ్చున్నారు.
భవిష్యత్తులో యువత ఎలాంటి చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలి సన్మార్గంలో ప్రయాణించాలని సూచించారు. రానున్న భవిష్యత్తు అంతా బావి భారత పౌరులదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ సౌజన్య, పిడి చంద్రయ్య ,పిడి తస్లీమ్, రెహానా ,వేదావతి జయమ్మ ఇద్దయ్య పది మండలాల కోఆర్డినేటర్లు , మాజీ ఎంపీపీ కొందూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్ ,మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు రాటకొండ నరేంద్ర ప్రసాద్, ఉప్పు శ్రీశైలం,చిక్కొండ సాయిరాం, గ్రామ ప్రజలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram